ప్రజాశక్తి
మంగళవారం 12 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విజయవాడ బస్టాండ్ రైల్వే బ్రిడి, వన్‌టౌన్ ప్రాంతాల్లో నిలిచిన వర్షం నీరు

భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాల్లోకి నీరు
- వాహనాల రాకపోకలకు అంతరాయం
- కృష్ణాజిల్లాలో సగటు వర్షపాతం 55.4 మిమీ
- ఎన్‌టిఆర్ జిల్లాలో 38.48 మిమీ

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, విజయవాడ : బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఆదివారం రాత్రి నుండి సోమవారం ఉదయం వరకు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షాలు రైతులకు కొంత ఊరట కలిగించాయి. అయితే పలు గ్రామాలు, పట్టణాల్లోని పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. జనజీవనం స్తంభించింది. విజయవాడ బీసెంట్‌రోడ్డు, వన్‌టౌన్, లోబ్రిడ్జి, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. పలు ప్రాంతాల్లో చిరు వ్యాపారాలు నిలిచిపోయాయి. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజి వ్యవస్థతతో నీరు రోడ్లపైనే ప్రవహించింది. వన్‌టౌన్‌లోని భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కబేళా, నైజాంగేటు, టుటౌన్‌లోని మ్యూజియం రోడ్డు, బిగ్‌బజార్, బీసెంట్ రోడ్డు, గాంధీనగర్, హనుమాన్‌పేట, సింగ్‌నగర్, సిద్దార్థా పాలీక్లీనిక్ రోడ్డు, పటమట రైతు బజార్, గురునానక్ కాలనీ, అయ్యప్పనగర్, రాణిగారితోట, కృష్ణలంక తదితర ఏరియాల్లోని లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరింది. బాపు మ్యూజియంలో భారీ వృక్షం నేలకూలింది. నగరంలో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కృష్ణాజిల్లాలో ఆదివారం ఉదయం 8.30 నుంచి సోమవారం ఉదయం 8.30 గంటల వరకు 55.4 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. గన్నవరంలో అత్యధికంగా 161.6 మిమీ నమోదు కాగా, అత్యల్పంగా కోడూరులో 9.4 మిమీ నమోదైంది. ఉంగుటూరులో 106.4 మిల్లీమీటర్లు, పెదపారుపూడిలో 103.4, గుడివాడలో 102.4, ఉయ్యూరులో 85.8, కంకిపాడులో 78.2, నందివాడలో 78.2, పామర్రులో 75.6, పెనమలూరులో 70.6, బాపులపాడులో 69.4, పెడనలో 61.2, గుడ్లవల్లేరులో 57.2, తోట్లవల్లూరులో 54.4, మచిలీపట్నంలో 36.8, గూడూరులో 35.2, కృత్తివెన్నులో 35.2, (మిగతా 6లో)

బంద్ పాక్షికం

- యధావిధిగా ఆర్‌టిసి బస్సులు
- ప్రయివేటు విద్యా సంస్థలు మూసివేత
- టిడిపి నేతల అరెస్టు, గృహ నిర్బంధం

ప్రజాశక్తి - విజయవాడ, కృష్ణా ప్రతినిధులు

స్కిల్ డవలప్‌మెంట్ స్కాంలో కేసులో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు చేసి రిమాండ్ విధించడాన్ని నిరసిస్తూ ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల్లో ఆ పార్టీ నిర్వహించిన బంద్ పాక్షికంగా జరిగింది. బంద్ ప్రభావం కనిపించలేదు. బంద్ నేపథ్యంలో పలుచోట్ల టిడిపి శ్రేణులు ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించాయి. పలువురు టిడిపి నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మరికొందరిని గృహ నిర్బంధంలో ఉంచారు. తోపులాటలు, వాగ్వాదాలు వంటి చిన్న చిన్న ఘటనలు మినహా బంద్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం సమయంలో కాస్త ఉద్రిక్తతలు చోటు చేసుకున్నా క్రమేణా సద్దుమణిగాయి. ఎలాంటి

అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు. టిడిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్‌తో పాటు విజయవాడ తూర్పు ఎంఎల్‌ఎ గద్దె రామమోహనరావు, మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీ ఎంఎల్‌ఎలు బోండా ఉమా, తంగిరాల సౌమ్య, శ్రీరామ్ తాతయ్య, నల్లగట్ల స్వామిదాస్ తదితర నేతలను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. వీరిలో కొందరిని గృహ నిర్బంధంలో ఉంచారు. ఉదయం నుంచే తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమాలకు దిగారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టారు. బస్సుల రాకపోకలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆందోళనలు దిగిన గద్దెతోపాటు ఇరత నేతలను అరెస్ట్ చేసిన గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనలో చిన్న పాటి ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు, నేతలకు మధ్య తోపులాటలు, వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో (మిగతా 6లో)

15న బందరు మెడికల్ కళాశాల ప్రారంభం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఈనెల 15వ తేదీన మచిలీపట్నం వైద్య కళాశాల ప్రారంభోత్సవం జరుగుతుందని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. మచిలీపట్నంలోని కలెక్టరేట్లోని తన చాంబర్లో సోమవారం ఆయన మెగా కంపెనీ అధికారులు, వైద్యులు, ఇంజనీరింగ్ అధికారులతో మచిలీపట్నం వైద్య కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి విజయనగరం నుంచి మచిలీపట్నం, ఏలూరు, రాజమహేంద్రవరం, నంద్యాలలో నూతనంగా నిర్మించిన వైద్య కళాశాలలను వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని తెలిపారు. ఈక్రమంలో అన్ని వసతులతో నిర్మాణాలను పూర్తి చేసుకున్న మచిలీపట్నం వైద్య కళాశాల ప్రాంగణంలో వర్చువల్ విధానానికి అవసరమైన స్క్రీన్లు, క్వాలిటీ సౌండ్ సిస్టం, కెమెరాలు, లైటింగ్, సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ రోజున జిల్లా మంత్రులు, శాసనసభ్యులు, ఇతర అధికారులు పాల్గొంటారని, ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని పేర్కొన్నారు. అంతరాయం లేని హై బ్రాండ్ విడ్త్ ఇంటర్నెట్ సౌకర్యం, జనరేటర్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. వైద్య కళాశాల ప్రవేశ మార్గం వద్ద ఆర్చ్ నిర్మాణం, వైయస్సార్ విగ్రహం ఏర్పాటు బుధవారంలోగా పూర్తి కావాలన్నారు. అతి తక్కువ సమయంలో శరవేగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న వైద్య కళాశాలలోని వివిధ భవనాలు, ల్యాబ్ లు, డిజిటల్ బోధన పద్ధతులు ఇతర వసతులను ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ చేసేవిధంగా రెండు నిమిషాల నిడివి గల షార్ట్ వీడియోను తయారు చేయాలన్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సమిష్టిగా కషి చేయాలని కలెక్టర్ వారికి సూచించారు. ఈసమావేశంలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆశాలత, ఏపీ ఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులు రవీంద్రబాబు, నళిని, రవీంద్ర, మెగా కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేశ్వరరావు, సిబిఆర్ఈ నిర్మల్ కుమార్, వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ఆత్మహత్యాయత్నం చేసుకున్న వ్యక్తి

స్పందనలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : స్థానిక అధికారులకు ఎన్నిసార్లు తన సమస్యను విన్నవించినా పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారన్న మనస్తాపంతో కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం కొత్త మాజేరుకు చెందిన వ్యక్తి యార్లగడ్డ నరసింహారావు సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఆత్మహత్యకు ప్రయత్నించాడు. కష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్లో ఫిర్యాదు ఇచ్చేందుకు వచ్చి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఆకస్మిక ఘటనతో ఖంగుతిన్న అధికారులు ఆ ప్రయత్నాన్ని నిలువరించి పోలీసు వాహనంలో వెంటనే జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. నరసింహారావు ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

నరసింహారావు ఆరోగ్య పరిస్థితిపై జెసి ఆరా

ఆత్మహత్యకు ప్రయత్నించిన నరసింహారావును కష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ (మిగతా 6లో)

కొండచరియలను తొలగిస్తున్న దృశ్యం; పరిశీలిస్తున్న మంత్రి కొట్టు, ధ్వంసమైన వాహనం

కొండచరియలతో భయభ్రాంతులు

ఐదు ద్విచక్ర వాహనాలు ధ్వంసం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గగుడి వద్ద దుర్గా ఘాట్ సమీపంలో ప్రధాన రహదారిపై సోమవారం కొండ చరియలు విరిగిపడడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ సంఘటనలో ఐదు ద్విచక్ర వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. వర్షం కారణంగా అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దుర్గమ్మ మొక్కు తీర్చుకునేందుకు రాజమండ్రి నుండి ఆదిమూలం సురేష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపె వచ్చాడు. కేశఖండన శాల వద్ద సబ్‌వే ప్రాంతంలో తన వాహనాన్ని నిలిపి తల నీలాలు సమర్పించుకుని కృష్ణానదిలో స్నానం చేసి దుర్గమ్మ దర్శనానికి వెళ్లాడు. ఈ సమయంలో ఒక్కసారిగా కొండ చరియలు విరిగి పడ్డాయి. దీంతో అక్కడ నిలిపిన ఆయన ద్విచక్ర వాహనం ధ్వంసమైంది. కేశఖండన శాలలో టికెట్లు విక్రయించే అప్పారావు తన ద్విచక్ర వాహనం అక్కడ నిలిపి విధులకు వెళుతుండగా, (మిగతా 6లో)

రోడ్డును ప్రారంభిస్తున్న వెలంపల్లి, భాగ్యలక్ష్మి

40వ డివిజన్‌లో రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: జనసేన టీడీపీకి బ్రాంచ్ పార్టీ అని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. సోమవారం స్థానిక 40వ డివిజన్‌లోని చర్చ్ రోడ్, హనుమయ్య వీధి, పోపురి వారి వీధి, అమత అపార్ట్‌మెంట్ వీధుల్లో సుమారు రూ.80.31 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లను వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ .సీఐడీ కి రాష్ట్ర ప్రభుత్వం స్వేచ్ఛ ఇవ్వడంతో చంద్రబాబు చేసిన అవినీతి బట్టబయలు అయ్యిందన్నారు. చంద్రబాబు ఇచ్చే ప్యాకేజ్ కోసమే పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నాడని విమర్శించారు. పవన్ కళ్యాణ్‌కి ప్యాకేజ్ వస్తేనే ఏపీకి వస్తాడని అన్నారు. టీడీవీ, జనసేన పార్టీలకి రాష్ట్రంలో ఓటు అడిగే అర్హత లేదన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ యరడ్ల అంజనేయ రెడ్డి, వైసీపీ నాయకులు మైలవరపు దుర్గా చిరంజీవి రావు, కేసరి కృష్ణా రెడ్డి, చిన్నోడు, ఎం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ ప్రణాళికను రూపొందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 16వ తేదీ లోగా జిల్లా పర్యావరణ ప్రణాళిక (డిస్ట్రిక్ట్ ఇన్విరాన్మెంట్ ప్లాన్ (డిఇపి)) ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. జిల్లాకు ప్రత్యేక పర్యావరణ ప్రణాళికను రూపొందించడంపై కాలుష్య నియంత్రణ శాఖ, మున్సిపల్ కమిషనర్లు, వైద్యఆరోగ్య, గనులు భూగర్భ, గ్రౌండ్

వాటర్, జల వనరులు తదితర శాఖ అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆయన కార్యాలయం నుండి గూగుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన అనంతరం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాకు ప్రత్యేక పర్యావరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దీనిలో భాగంగా ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, బయో మెడికల్, ప్లాస్టిక్ వేస్ట్,ఇండస్ట్రియల్ వేస్ట్, ఇ వేస్ట్, ఎయిర్ క్వాలిటీ తదితర ఏడు అంశాలతో కూడిన పర్యావరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. గహాల నుండి వచ్చే మురుగు నీరు త్రాగు నీటి కాలువలలో కలవకుండా పట్టణ, గ్రామ స్థాయిలో ప్రత్యేక ట్రీట్మెంట్ ప్లాంట్లు ఉండాలన్నారు. ఆసుపత్రుల నుండి వచ్చే బయో మెడికల్ వేస్టును, మురికినీటిని శుద్ధి చేసే ట్రీట్మెంట్ ప్లాంట్లను, ఆయా ఆసుపత్రులు పర్యావరణానికి హాని కలగకుండా నిర్వహిస్తున్న విధానాన్ని వైద్య, ఆరోగ్య, కాలుష్య నియంత్రణ శాఖలు తప్పని సరిగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రుల నుండి నాలుగు రకాల వ్యర్థాలు వస్తుంటాయని ఆయా వ్యర్థాలను ప్రత్యేకంగా కాలర్ కోటెడ్ బిన్స్ ద్వారా హాని లేకుండా తరలించే విధానాన్ని అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎలక్ట్రానిక్ వేస్ట్ వ్యర్థాలను రీ సైకిలింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రియల్ టైం ఎయిర్ పొల్యూషన్లో భాగంగా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ లోని కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్ , ఓజోన్, సల్ఫర్ డయాక్సైడ్ శాతాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ ద్వారా నిరంతరం తెలుసుకొనే విధంగా నగరంలోని భవానీపురం, రాజీవ్ గాంధీ పార్కుల వద్ద ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ డిస్ ప్లేను త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గూగుల్ కాన్ఫరెన్స్ లో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఇఇ. పి. శ్రీనివాస్, డియంఅండ్ హెచ్ ఓ డా. యం. సుహాసిని, మైన్స్ డిడి సుబ్రమణ్యేశ్వరావు, ఇరిగేషన్ ఇఇ కష్ణారావు, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ ఉన్నారు.

బస్టాండ్ వద్ద ఆందోళనాకారులను అడ్డుకుంటున్న పోలీసులు

ఉమా, కేశినేని చిన్ని నిరసన

బుద్దా వెంకన్నను అరెస్టు చేస్తున్న పోలీసులు

ఎక్కడికక్కడ అరెస్టులు

ఎన్‌టిఆర్ జిల్లాలో టిడిపి బంద్ ప్రశాంతం

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌లో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లాలో టిడిపి శ్రేణులు బంద్ పాటించాయి. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, బంకులను టిడిపి నాయకులు మూయించారు. బంద్‌లో భాగంగా ర్యాలీలు, రాస్తారోకోలు, నిరసనలకు దిగిన టిడిపి నాయకులను పోలీసులకు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు.

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ పిఎన్ బస్‌స్టేషన్ వద్ద ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు నేతృత్వంలో నిర్వహించిన ఆందోళన సందర్భంగా 16 మందిని కృష్ణలంక పోలీసులు అరెస్ట్ చేసి గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఉదయం 8.30 సమయంలో ఎమ్మెల్యే గద్దెతో పాటు టిడిపి కార్పొరేటర్ ముమ్మనేని వెంకట ప్రసాద్, జాస్తి సాంబశివరావు, మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ, పలిశెట్టి అన్నారావు, కృష్ణా-పెన్నా ప్రాంత జనసేన నాయకులు రావి సౌజన్య, అలాగే జనసేన తూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జి అమ్మిశెట్టి వాసు తదితరులు పిఎన్ బస్‌స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ క్రమంలో నార్త్ ఎసిపి డాక్టర్ రవికిరణ్ నేతృత్వంలో కృష్ణలంక సిఐ దుర్గారావు, గవర్నర్‌పేట సిఐ సురేష్‌బాబు ఆందోళనకారులను అరెస్ట్ చేశారు. మధ్యాహ్నం తరువాత సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. లెనిన్ సెంటర్‌లో ఆందోళన నిర్వహిస్తున్న టిడిపి ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి, చిన్న తదితర 13 మందిని అరెస్ట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, టిడిపి నాయకులు కేశినేని చిన్ని, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు నేతృత్వంలో బొండా ఉమామహేశ్వరరావు నివాసం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నుపాటి ఉషారాణి, పలువురు టిడిపి, జనసేన నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** టిడిపి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నను పోలీసులు అరెస్టు చేసి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు ఎంఎస్ బేగ్‌ను ఆయన ఇంటివద్దే పోలీసులు అడ్డుకోవడంతో స్వల్ప తోపులాట జరిగింది. వన్‌టౌన్‌లోని కొన్ని ప్రాంతాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు మోటార్‌సైకిళ్లపై తిరుగుతూ షాప్‌లను మూయించారు. 43వ డివిజన్ అధ్యక్షుడు దూది బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. పోలీసులు ముఖ్య నాయకులను భవానీపురం పోలీసుస్టేషన్‌కు బలవంతంగా తరలించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నాయకురాలు ఝాన్సీ శంభాని, టిడిపి నాయకులు కొనికి కొండయ్య, పూజల శ్రీనివాస్, టైలర్ వెంకటేశ్వర్లు, ఈశ్వరమ్మ, నరసింహ, అప్పన్న, సందాక వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. 44వ డివిజన్ టిడిపి అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బడుగు గణేష్, కుప్పిలి నాగబాబు, సత్యనారాయణసింగ్, ఎల్.పాల్, కిలాని దుర్గారావు, సరగడ నాగిరెడ్డి పాల్గొన్నారు. జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ టిడిపి నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరాల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేష్, రాజు సోలంకి, పల్లంటి గంగాధర్, కాకు మల్లికార్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** తొర్రగుంటిపాడు అడ్డరోడ్డు వద్ద రాస్తారోకో చేశారు. నల్ల రిబ్బన్లు ధరించి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అబ్బూరి నాగమణి, తోట నాగమల్లేశ్వరరావు, బుజ్జి, మన్నే కళావతి, లగడపాటి పుష్పరెణి, లగడపాటి బాబి పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే సౌమ్య తన ఇంటి ప్రహరీ గోడ దూకే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. టిడిపి, జనసేన, సిపిఐ, ఎంఆర్పిఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మాజీ మంత్రి నెట్టెం రఘురాం, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ సూచనలతో శ్రీరాం ధనుంజయ (చినబాబు), మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకష్ణ, గట్టిడి దుర్గాప్రసాద్, నూకల కుమార్ రాజా, యలమంచిలి రాఘవేంద్ర, కంచేటి గీతా రాణి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో బంద్ నిర్వహించారు. **ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** విజయవాడ పటమటలో ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, 12వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు నేతృత్వంలో బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి పటమట స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో గద్దె ప్రసాద్, శాయన సత్యనారాయణ, జక్కుల సుబ్బారావు, మాదల చిన్నతల్లి, వేములపల్లి శ్రీను, కామినేని రవి, దేవేంద్ర, కొర్రపాటి శ్రీను, మేదరమెట్ల నారాయణ పలువురు పాల్గొన్నారు. 3వ డివిజన్‌లోని పలు కాలనీల్లో మహిళలు పెద్ద ఎత్తున నల్లజెండాలు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి పేరేపి ఈశ్వర్, తాడి బాబూరావు, గద్దె రమేష్, పి.కృష్ణబాబు, జి.రాజశేఖర్, కె.హరీష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం:** రెడ్డిగూడెంలో టిడిపి, జనసేన పార్టీలు తలపెట్టిన బంద్ ప్రశాంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో ముప్పిడి నాగేశ్వరరెడ్డి, జానాలపాటి వేణుగోపాల్‌రెడ్డి, మాతంగి రామారావు, చాట్ల అచ్చియ్య, కాంతారావు, సుందరరామిరెడ్డి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** కంచికచర్లలో టిడిపి మండలఅధ్యక్షుడు కోగంటి బాబు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శన చేస్తున్న నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అల్లడి కోటేశ్వరరావు, తాడపనేని లక్ష్మణరావు, బాజీ, ప్రసాద్, ఎంపిటిసి వెంపరాల వెంకటేశ్వరరావు, పేరకలపాడు సర్పంచ్ మన్నే సాత్విక, నాయకులు షేక్ షబ్బీర్, మూరకొండ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** వత్సవాయిలో సిఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కిలారి సిన్ని, ఆవుల రామారావు, పెద్ది రామారావు, వడ్లమూడి రాంబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును టిడిపి కార్యాలయం వద్ద మైలవరం సిఐ మోహన్‌రెడ్డి అడ్డుకున్నారు. దీంతో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాత పోతురాజు, శోభన్ బాబు, బాలకృష్ణ, సుభాని, లంక రామకృష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం:** గంపలగూడెంలో బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో రేగళ్ల వీరారెడ్డి, చెరుకూరి రాజేశ్వరరావు, వై.పుల్లయ్య చౌదరి, బూరుగు నారాయణ, మానికొండ రామకృష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** రాష్ట్ర బంద్ తిరువూరులో సంపూర్ణంగా జరిగింది. టిడిపి నాయకులు సుంకర కృష్ణమోహనరావు బంద్ విజయవంతంగా నిర్వహించారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నంలో బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో వేముల వెంకటకృష్ణ నొక్కినాల బెనర్జీ, వేముల శ్రీనివాసరావు, మోహన్ పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో...

జగ్గయ్యపేటలో ర్యాలీ

43వ డివిజన్‌లో...


మైలవరంలో...

నందిగామలో...

పెనుగంచిప్రోలులో...

పటమటలో...

వత్సవాయిలో...

గ్రంథాలయాల్లో పోటీ పరీక్షల పుస్తకాలు

- సంస్థ చైర్‌పర్సన్ జమలపూర్ణమ్మ

ప్రజాశక్తి-గన్నవరం : నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను ఉమ్మడి జిల్లాల్లోని అన్ని గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచామని ఆ సంస్థ చైర్ పర్సన్ టి. జమలపూర్ణమ్మ అన్నారు. స్థానిక గ్రేడ్-1 గ్రంథాలయానికి సోమవారం పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో జమలపూర్ణమ్మ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగుల కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని వసతులు కల్పించాలన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలన్నారు. విజయ వాడ ఠాగూర్ గ్రంథాలయం ప్రక్కనే రూ.56 లక్షలతో నిరుద్యోగుల కోసం అదనపు భవనాన్ని నిర్మించినట్లు చెప్పారు. రూ.1.50 కోట్లతో గ్రంథాలయాలను మరమ్మత్తులు చేపించేందుకు ప్రణాళికా సిద్ధం చేశామన్నారు. ఇప్పటికే పెనమలూరులో రూ.26లక్షలతో కొత్త భవనాన్ని నిర్మించగా వణుకూరులో రూ.16లక్షలతో కొత్త భవనానికి శంఖుస్థాపన జరిగిందన్నారు. గ్రంథాలయాల అభివద్ధికి దాతల సహకారం అవసరమన్నారు. సూరపనేని వెంకట పాండు రంగారావు జ్ఞాపకార్థం ఆయన బావమరిది ఎన్ఎస్ఎస్-ఎస్ఐ రామాంజనేయులు రూ.5వేలు విలువ చేసే పుస్తకాలు, ఫ్యాడ్లు అందజేసినట్లు తెలిపారు. గ్రేడ్-1 లైబ్రేరియన్ రమాదేవి, బాబూరావు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

అనుమానాస్పద మృతిపై విచారణ జరపాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడ : నందివాడ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శిరీషను తక్షణం సస్పెండ్ చేసి, ఆమె భర్త అశోక్ అనుమానాస్పద మృతిపై జుడిషియల్ విచారణ జరిపించాలని సిపిఎం నాయకులు ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ నందివాడ ఎస్ఐ భర్త అశోక్ మతిపై అతని కుటుంబ సభ్యులు, బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇది ముమ్మాటికీ హత్యనే అని, అశోక్ ది ఆత్మహత్య కాదని అతని బంధువులు పేర్కొంటున్నారన్నారు. అందువల్ల ఆమె ఈ కేసుపై ప్రభావం చూపకుండా తక్షణం ఆమెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. శిరీషను సస్పెండ్ చేయకుంటే మృతుని కుటుంబానికి న్యాయం జరిగే అవకాశం లేదన్నారు. పోలీసు డిపార్టుమెంటు ఆమెకు సంబందించిన విషయం కావడంతో, ఆశాఖ అధికారులు కూడా పక్షపాతంతో వ్యవహరించే అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో బాధితుడి కుటుంబ సభ్యులు కూడా ఎన్నో అనుమానాలు వ్యక్తం చేయడంతో జుడీషియల్ విచారణకు డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సిపియం నాయకులు శివనాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

విలేకర్లుతో మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి

బాధ్యతలు స్వీకరించిన మరియాదేవి

అవనిగడ్డ ఎండిఒగా మరియాదేవి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో గత ఏడాది పైగా మండల పరిషత్ అభివద్ధి అధికారి పోస్ట్ ఇన్చార్జి అధికారి ఈ శైలజ కుమారి విధులు నిర్వహిస్తుండగా రెగ్యులర్ ఎంపీడీవో గా ఎం మరియాదేవి సోమవారం విధుల్లో చేరారు. గుంటూరు జిల్లా అమతలూరు కు చెందిన మరియదేవిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై అవనిగడ్డకు బదిపై వచ్చారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి పి శైలజకుమారి, కార్యాలయం సిబ్బంది నూతన ఎంపీడీవోకు స్వాగతం పలికారు.

ప్రభుత్వ ఆంక్షలు మంత్రికి వర్తించవా..? : బొడ్డు

ప్రజాశక్తి-పెడన : ప్రభుత్వం విధించే నిబంధనలు అధికార పార్టీ వారికి వర్తించవా అని బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు ప్రశ్నించారు. సోమవారం అయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బంద్ సందర్భంగా పెడన నియోజకవర్గంలో 144 సెక్షన్ నట్లు అధికారులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రతిపక్ష నాయకులను కట్టడి చేసిన పోలీసులు అధికార పార్టీకి చెందిన మంత్రి జోగి రమేష్ ఆంక్షలు ఉల్లంఘించి ప్రారంభోత్సవాలు జరిపారని వేణు విమర్శించారు. ఇందుకు ఆర్డిఓ సమాధానం చెప్పాలని వేణు డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అరాచక విధానాలు నిరసిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు రాష్ట్ర బంద్ పిలుపుకు స్పందించిన ప్రజలు వర్తక, వాణిజ్య సంఘాలు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించారని వేణుగోపాలరావు అన్నారు. చంద్రబాబు పట్ల ప్రభుత్వ అరాచకాన్ని ప్రజలు నిరసనను బంద్ విజయవంతం కావడమే నిదర్శనం అని అన్నారు.

బంగారు పతకం బహూకరణ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్థానిక నోబుల్ కళాశాలలో హిందీ విభాగాధిపతి డా. పల్లికొండ శాంతి అత్యుత్తమ పిహెచ్డి థీసిస్‌తో గోల్డ్ మెడలుకు ఎంపికయ్యారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఈ నెల 9 వ తేదీన జరిగిన స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ యస్. నజీర్ బంగారు పతకాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ డా. ఎస్ జె ఎర్నెస్ట్, అధ్యాపకులు, సిబ్బంది డా. శాంతిని అభినందించారు.

మిల్లర్లు ధాన్యం సేకరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దాన్యం సేకరించేందుకు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు రైస్ మిల్లర్లను కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో కలసి రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ధాన్యం కొనుగోలు పై సన్నద్ధత సమావేశం నిర్వహించారు. జిల్లాలో పండించిన దాన్యం కొనుగోలు ఏ విధంగా జరపాలో జిల్లా కలెక్టర్ రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ-పంట నమోదు చేసుకున్న రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరించాల్సి ఉందన్నారు. జిల్లాలో 7 నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించే పరిస్థితి ఉందన్నారు. ఇందుకోసం అవసరం మేరకు బ్యాంకు గ్యారంటీలు, కావలసినన్ని గోనెసంచులు సిద్ధం చేసుకోవాలన్నారు. ధాన్యం నాణ్యత, పరిమాణం, తేమ శాతం లో ఎలాంటి తేడా లేకుండా సజావుగా ఉండేలా పక్కా ప్రణాళిక తయారు చేస్తున్నామన్నారు. ధాన్యంలో 17 శాతం కంటే తేమ మించి ఉండరాదన్నారు. ఒక మొబైల్ బందాన్ని ఏర్పాటు చేసి ఎక్కడైనా ధాన్యం కొనుగోలులో సమస్యలు తలెత్తితే వెంటనే ఆ బందం స్పందించి దాన్ని పరిష్కరించేందుకు కషి చేస్తుందన్నారు. రైతులకు, రైస్ మిల్లర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చెల్లింపులు జరిగే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దాన్యం రవాణా చేసే వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేసి ట్రాకింగ్ చేస్తామన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఏ. శ్రీధర్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు పిన్నమనేని వీరయ్య పలువురు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లతో మాట్లాడుతున్న కలెక్టర్

తిరుపతమ్మ ఆలయ అభివృద్ధికి లక్ష విరాళం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం అభివద్ధి కొరకు ఈ శ్రావణ మాసంలో యూఎస్ఏకి చెందిన గొట్టిముక్కల భానుదేవు వర్మ శ్రీ సుష్మా చౌదరులు లక్ష రూపాయలు విరాళం పాతూరి దుర్గారాణి ద్వారా సోమవారం ఆలయ నిర్వహకులు జాస్తి శ్రీధర్ రావుకు అందజేశారు. దాతలకు ప్రత్యేకంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాస్తి ఫణి శేఖర్ కాసన్నేని నాని పొట్లు శివ లీల గుండపనేని శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం

దాతల సహకారంతో రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండల పరిధిలోని అశ్వరావు పాలెం వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో అవనిగడ్డ గ్రామానికి చెందిన కీర్తిశేషులు మాదివాడ ఎతిరాజు కుమారులు మాదివాడ రవికుమార్ మాదివాడ విజయ భాస్కర్ లు 50వేల ఆర్థిక సహాయంతో మరమ్మత్తులు నిర్వహించారు. గడచిన నాలుగున్నర ఏళ్ల నుండి అవనిగడ్డ నుండి అశ్వరావు పాలెం గ్రామానికి వెళ్లే ఆర్ అండ్ బి రహదారి అభివద్ధి గురించి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడంతో రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. మండల కేంద్రమైన అవనిగడ్డ నుండి ఆ గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే గ్రామస్తులు నిత్యం నరకం చూస్తున్నారు. రాత్రిపూట ప్రయాణించాలంటే మరింత భయపడేవారు. అధికారులకు గ్రామస్తులు ఎన్నిసార్లు విన్నవించిన సమస్య పరిష్కారం కాలేదు. దీనితో గ్రామ సర్పంచ్ పండ్రాజు లంకమ్మ ప్రసాద్ ముందుకొచ్చి తన సొంత నిధులతో గతంలో రోడ్డుకు మరమ్మతులు చేయించారు. అయినప్పటికీ వర్షాలకు రోడ్డు మరలా దెబ్బతినడంతో యథాస్థితికి చేరింది. ఇటీవల గ్రామస్తులంతా ఏకమై రోడ్డు నిర్మాణం కోరుతూ రోడ్డుపై గుంతలలో చేపలు పడుతూ నిరసన తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం కలగకపోవడంతో గ్రామ ప్రజలు విద్యార్థులు పడుతున్న బాధలను గమనించిన దాతలు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు.

13 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జీఎఫ్) అధ్వర్యంలో మండల స్థాయి క్రీడాపోటీలు ఈనెల 13వ తేదీ నుండి వీరవల్లి హైస్కూల్లో నిర్వహించనున్నట్లు హెచ్ఎం నిర్మల తెలిపారు. వీరవల్లి హైస్కూల్లో మండల క్రీడల సమన్వయకర్త పామర్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. 13తేదీన 14, 17 సంవత్సరాల బాలురకు, 14వ తేదీ బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, షటిల్బ్యాడ్మింటన్,బాల్బ్యాడ్మింటన్, టెన్ని కాయిట్, యోగ, అథ్లెటిక్స్ లో టోర్నమెంట్, సెలక్షన్లు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య పాఠశాలలకు చెందిన వ్యాయామోపాధ్యాయులు 13వతేదీ ఉదయం 9గంటలకు ఆయా పాఠశాలల్లోని క్రీడాకారులతో పాటు వయస్సు, పాల్గొనే క్రీడ, తదితర వివరాలతో కూడిన దరఖాస్తులను తప్పనిసరిగా అందజేయాలని సూచించారు.మిడే మీల్స్ సంబందించిన ఫారాలు తప్పనిసరి అని మండల క్రీడల సమన్వయకర్త పామర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి హైస్కూల్ పీడీ విస్లావతు లక్ష్మణరావు, విశ్రాంత వ్యాయామోపాధ్యాయుడు అక్కినేని రాఘవేంద్రరావు, పీడీ బీఎస్ రామచంద్రుడు, జి.సుబ్బారావు,ఆళ్ల కష్ణారావు.. మానుకొండ రమణగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

చేయూత మహిళా మార్ట్ ప్రారంభం

ప్రజాశక్తి-పెడన : పెడన మెయిన్ రోడ్‌లో పెడన మండల చేయూత మహిళ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ వారిచే ఏర్పాటుచేసిన చేయూత మహిళా మార్ట్ నూతన స్టోర్ రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ మహిళలను ఆదుకునేందుకు ఇలాంటి ఒక ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పెడన మండల నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో మహళలు, డ్వాక్రా మహిళలు, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మార్ట్ ప్రారంభిస్తున్న మంత్రి జోగి రమేష్

దుకాణ సముదాయాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ఆలయానికి ఉత్తరం వైపున నూతనంగా నిర్మించనున్న

దుకాణ సముదాయాలకు సోమవారం ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటి కలెక్టర్ కె రమేష్ నాయుడు, చైర్మన్ చెన్న కేశవరావులు భూమిపూజ చేశారు. 26 లక్షల రూపాయలతో 30 దుకాణ సముదాయాలు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ వైకుంఠరావు, ఎఈ రాజు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

నందిగామలో భద్రత కట్టుదిట్టం : డిసిపి

ప్రజాశక్తి- నందిగామ: నందిగామ పట్టణంలో డిసిపి అజిత వేజెండ్ల భద్రత కట్టుదిట్టం చేశారు.డిసిపి ఆధ్వర్యంలో నందిగామ వీధుల్లో

పోలీసులు ఫుట్ మార్చ్ నిర్వహించారు. డిసిపి అజిత మాట్లాడుతూ సిబ్బంది అంతా అలర్ట్ గా ఉండాలని లా అండ్ ఆర్డర్ కు ఎటువంటి భంగం కలగకుండా సిబ్బంది గట్టిగా పని చేయాలని డిసిపి అన్నారు. ఈ ఫుట్ మార్చ్‌లో ఏసిపి జనార్దన్ నాయుడు, సిఐ హనీష్ రూరల్, సీఐ నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

ఎడిసిపికి 38 ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజల అర్జీల పరిష్కారానికి ఆయా పోలీస్టేషన్ల ఎస్‌హెచ్‌ఒలు చర్యలు తీసుకోవాలని అడిషనల్ డిప్యూటీ

పోలీసు కమిషనర్ (ఎడిసిపి) పి వెంకటరత్నం ఆదేశించారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో స్పందన కార్యక్రమం సోమవారం జరిగింది. ఎడిసిపి వెంకటరత్నం బాధితుల నుండి వివిధ సమస్యలు, వినతులను స్వీకరించారు. విజ్ఞప్తులకు సంబంధించి నేరుగా భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వార సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నందిగామ బార్ న్యాయవాది కోట రాజుపై నందిగామ రూరల్ సిఐ దురుసుగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ సోమవారం కోర్టు విధులను బహిష్కరించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపాక కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జే శ్రీనివాసరావు, ప్రసాద్, నరసింహారావు, బిక్షమయ్య, వెంకటరామయ్య, దాసరి నాగేశ్వరరావు, కష్ణయ్య, శ్రీనివాసరావు, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ఎసిపి కార్యాలయం వద్ద న్యాయవాదులు సోమవారం నిరసన తెలిపారు. సిఐపై చట్ట పరమైన చర్యలు తీసుకొని, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ నందిగామ ఎసిపికి నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాదులు న్యాయవాది కోట రాజుతో కలిసి ఫిర్యాదు చేశారు. దాడి చేసిన సిఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు, వెంకటేశ్వరరావు, దాదా హుస్సేన్, పంది ప్రకాశ్, వేల్పుల స్వామి, పులవర్తి కోటి, గుర్రాల వెంకటరత్నం పాల్గొన్నారు.

నందిగామలో వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

సహకార వ్యవస్థ బలోపేతానికి కృషి : పద్మావతి

సహకార భవనాన్ని ప్రారంభిస్తున్న పద్మావతి

ప్రజాశక్తి-వీరులపాడు: మండలంలోని జుజ్జూరు గ్రామంలో కేడీసీసీబీ నిధులు రూ.40 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనం, గోడౌన్ భవనాలను కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ తాతినేని పద్మావతి తో కలిసి శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, రైతుల సంక్షేమం -అభివద్ధి కోసం పలు పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కోఆపరేటివ్ సొసైటీల ద్వారా అందించటానికి చర్యలు తీసుకుంటున్నామని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందేలా కషి చేస్తున్నామన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు సొసైటీ భవనాలను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని, తద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు , పంట కొనుగోలు కేంద్రాలు ఆయా గ్రామాల్లోనే అందుబాటులో ఉంటాయన్నారు. రైతులకు పెద్ద ఎత్తున రుణాలను కూడా కేడిసిసి బ్యాంక్ పలు స్కీములు ద్వారా తక్కువ వడ్డీకే అందజేస్తుందని తెలిపారు.

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ

స్పందనలో ద్వారా వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ పింపగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఇన్‌చార్జ్ డిఆర్‌వో వెంకటేశ్వర్లు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ స్పందనలో నమోదు అవుతున్న ఆర్జీలకు తప్పనిసరిగా పరిష్కారం చూపాలన్నారు. పిటిషన్లు రీ ఓపెన్ రాకుండా నాణ్యతగా ఉండాలిని, రీ ఓపెన్ పిటిషన్ లను సీరియస్ గా తీసుకుని పరిష్కరించాలని ఆయా శాఖలను ఆదేశించారు. వినతులు ఎక్కువగా నమోదు అవుతున్న శాఖల పై అధికారులు దృష్టిపెట్టాలన్నారు. రీఓపెన్ పిటిషన్లను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు ప్రతి రోజు పరిశీలించుకోవాలన్నారు. రీ ఓపెన్ పిటిషన్ల పై అర్జీదారునితో మాట్లాడి అర్థమయ్యేలా అతనికి వివరించి సంతప్తి కలిగేలా పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం స్పందన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తూందన్నారు. నిర్ధేశించిన గడువులోనే సమస్యలకు పరిష్కారం చూపడం పై అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. స్థానికంగానే సమస్యలకు పరిష్కారం చూపే విధంగా క్రింది స్థాయి అధికారులకు సూచించినప్పుడే పరిష్కారం అవుతుందని అప్పుడే అర్జీదారుడు స్పందనపై పెట్టుకున్న నమ్మకానికి బలం చేకూర్చిన వారమవుతామన్నారు. నేడు స్పందనలో 46 ఆర్జీలు నమోదు కాగా వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 16, పోలీస్ 5, యంఏయుడి 5, వ్యవసాయం 3, కార్మిక శాఖ 3, హెల్త్ 2, దేవదాయశాఖ 2, పంచాయతీ 2, డిఆర్‌డిఏ 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ 2, విభిన్న ప్రతిభావంతులు 1, ఎపిసిపిడిసిఎల్ 1, హౌసింగ్ 1, విద్య 1 శాఖలకు సంబంధించిన ఆర్జీలు ఉన్నాయన్నారు.

మొక్కలను నాటడం అలవాటు చేసుకోండి

అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలిని ఇస్తాయని పర్యావరణానికి ఎంతో దోహదపడతాయన్నారు. మన ఇంటి స్థలాలలో మొక్కలు ప్రతి ఒక్కరు నాటుకోవాలని తెలిపారు. స్పందన కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పిడి జి. ఉమాదేవి, డియంహెచ్‌వో డా. యం. సుహాసిని, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారిణి కె. అనురాధ, జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ యం విజయభారతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి యం. రుక్మాంగదయ్య, హౌసింగ్ పిడి రజినీ కుమారి, పశుసంర్థక శాఖ జెడి కె. విద్యాసాగర్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలాజీ కుమార్, ఆర్‌అండ్‌బి ఎస్ఇ వి.కె. విజయశ్రీ, ఇరిగేషన్ ఎస్ఇ విష్ణుమోహన్‌రావు, ఎల్‌డియం కె. ప్రియాంక, డ్వామా పిడి జె. సునీత పాల్గొన్నారు.

జగ్గయ్యపేట ఎండిఒగా రమేష్‌బాబు బాధ్యతలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట ఎండిఒగా ఎం.రమేష్‌బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. పల్నాడు జిల్లా రాజుపాలెం మండల ప్రజా పరిషత్ నందు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నుండి పదోన్నతి పొందిన ఎం రమేష్ బాబు జగ్గయ్యపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. పెనుగంచిప్రోలు ఎండిఒ ఎస్‌వి ప్రసాద్ ఇప్పటివరకు ఇంచార్జ బాధ్యతలు నిర్వహించారు.

దీక్ష భగ్నం

ప్రజాశక్తి-తిరువూరు: టిడిపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శావల దేవద త్తు తిరువూరులో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు సోమవారం భగ్నం చేశారు. మూడు రోజుల నుండి దత్తు దీక్ష చేస్తుండటంతో ఆరోగ్యం క్షీణించింది. దీనీతో ఆయన్ను అంబులెన్స్‌లో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. టిడిపి నాయకులు కేశినేని చిన్ని దత్తుకు నిమ్మరసం దీక్షను విరమింప చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గద్దె వెంకటేశ్వరరావు, సంకురాత్రి జనార్ధనరావు, సుంకర కష్ణమో హన్ రావు తదితరులు పాల్గొన్నారు.

విఎంసి స్పందనకు 4 అర్జీలు

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజల వద్ద నుంచి స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ఆయా విభాగాల ఉన్నతాధికారులతో కలిసి కమిషనర్ వివిధ సమస్యలపై ప్రజల వద్ద నుంచి ఎనిమిది అర్జీలను స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగంనకు సంబందించి ఒక అర్జీ, ఇంజినీరింగ్ విభాగం ఒకటి, రెవెన్యూ రెండు, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి)-3, పబ్లిక్ హెల్త్ విభాగం-1 ఆర్జీలను కమిషనర్ స్వీకరించారు. అందుకున్న సమస్యలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. సమస్యలు పునరావతం కాకుండా

అర్జీలను స్వీకరిస్తున్న కమిషనర్ దినకరన్

శాశ్వత పరిష్కారం అందించాలని ఆదేశించారు. అందించే ఫిర్యాదుల సంఖ్యను తగ్గించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. విభాగాల ఉన్నతాధికారులు వారంలో తమకు కేటాయించిన సచివాలయాలను తప్పనిసరిగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించాలని, నోటీసు బోర్డుల ద్వారా సమాచారం ప్రజలకు అందేలా పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సుధాకర్‌రెడ్డిని సత్కరించిన ఎంఎల్‌సి

ప్రజాశక్తి-నందిగామ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డిని శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నిన్న సిఐడి తరపున వాదనలు వినిపించిన ఏఏజీని శాలువతో సత్కరించి, ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పలు విషయాలపై ఆయనతో కొద్దిసేపు ముచ్చటించారు.

విజయశేఖర్ సేవలు స్ఫూర్తిదాయకం : ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: గ్రామస్థాయి నుండి మార్కెట్ యార్డు చైర్మన్ వరకు అనేక పదవులకు సమర్ధవంతంగా అంకితభావంతో పనిచేసి పదవులకు వన్నెతెచ్చినటువంటి ముత్తినేని విజయ శేఖర్ సేవలు స్ఫూర్తిదాయకమని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చిల్లకల్లు గ్రామ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్ సంతాప సభకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, యువనాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్ బాబు, మైలవరం ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే కోనమనేని సాంబశివరావు పాల్గొని విజయశేఖర్ చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గ్రామ సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులుగా, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులుగా, మార్కెట్ యార్డ్ చైర్మన్ గా తదితర పదవులను అలంకరించి ప్రజాక్షేత్రంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న విజయ శేఖర్ సేవలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు.

గడపగడపకూ మన ప్రభుత్వం

పట్టణంలోని 10వ సచివాలయం 22వ వార్డు మఠం శివాలయం రోడ్డులో సోమవారం ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, యువ నాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్‌బాబు గడపగడపకు మన ప్రభుత్వం

విజయశేఖర్‌కు నివాళులర్పిస్తున్న ఉదయభాను, వసంత

కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రెటరీ జుబేర్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

శరవేగంగా బందరు పోర్టు పనులు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మచిలీపట్నం పోర్టు అభివద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, వివిధ పనులు పురోగతిలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయం నుండి సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో వివిధ పోర్టుల అభివద్ధి పనుల పురోగతిపై వరుసుగా సమీక్షించారు. పోర్టు, రెవెన్యూ అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గని మచిలీపట్నం పోర్టు అభివద్ధి పనుల గురించి సిఎస్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మచిలీపట్నం పోర్టు పనులు శరవేగంగా కొనసాగుతు న్నాయని తెలిపారు. మొత్తం 2,075 మీటర్ల సౌత్ బ్రేక్ వాటర్ నిర్మాణంలో ఇప్పటికి 650 మీటర్ల దూరం సముద్రం లోనికి పటిష్టంగా చొచ్చుకుపోతున్నట్లు చెప్పారు. అదేవిధంగా సముద్రంలో నార్త్ బ్రేక్ వాటర్ నిర్మాణం 250 మీటర్ల దూరం పూర్తయిందని తెలిపారు. రైల్, రోడ్ కనెక్టివిటీకి సంబంధించి మూడు దశల్లో చేపట్టే రహదారి అభివద్ధి పనులకు బీచ్ రోడ్డు నుండి బ్రేక్ వాటర్ వరకు రహదారి పనులు ప్రారంభమైనట్లు కలెక్టర్ చెప్పారు. రెండవ, మూడవ దశల్లో రహదారి అభివఅద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. టర్నింగ్ సర్కిల్ ఏరియా వద్ద ల్యాండ్ సైడ్ డ్రెడ్ జింగ్ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివయ్య, రైట్ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ జగదీష్, మెఘా ఇంజనీరింగ్ సంస్థ తరుపున రాఘవేంద్రరావు, కలెక్టరేట్ తహసిల్దార్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

రేపు ఉంగుటూరులో 'జగనన్నకు చెబుదాం' : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 13వ తేదీన గన్నవరం నియోజకవర్గంలోని ఉంగుటూరు మండలం కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై ప్రతి బుధవారం, శుక్రవారం ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సంబంధిత మండల కేంద్రాల్లో మాత్రమే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.ఆ ప్రకారం తొలివిడతలో ఈనెల 13వ తేదీన గన్నవరం నియోజకవర్గంలోని ఉంగుటూరు మండల కేంద్రంలో జగనన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆరోజున జిల్లా కలెక్టర్ తో సహా జిల్లా అధికారులందరూ మండలానికి వస్తారన్నారు. ప్రజల నుండి మధ్యాహ్నం వరకు అర్జీలు స్వీకరించి అనంతరం జిల్లా అధికారులు గ్రామాల్లో పర్యటించి వారి శాఖలకు సంబంధించిన అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమం గురించి ప్రజలందరికీ తెలిసేందుకు వీలుగా మండలంలో దండోరా, వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా విస్తతంగా ప్రచారం చేయవలసినదిగా సంబంధిత మండల అధికారులకు కలెక్టర్ సూచించారు. కావున ఉంగుటూరు మండలంలోని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

కోడూరు ఎండిఒగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిషత్ అభివద్ధి అధికారిగా ఆర్ శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎండిఓ గా పనిచేసిన జి సుధా ప్రవీణ్ బదిలీపై వెళ్ళగా అప్పటి నుంచి ఈఓపిఆర్డి నాగరేవతి, సూపరిండెంట్ ఆకుల పాండురంగారావు ఎండిఓ బాధ్యతలు నిర్వ హించారు. మంగళగిరి మండలంలో ఈవోపీఆర్డిగా బాధ్య తలు నిర్వహిస్తున్న ఆర్ శ్రీనివాసరావు పదోన్నతిపై కోడూరు మండల ఎండిఓగా బాధ్యతలు చేపట్టారు.

గోతులు పూడ్చాలని మోకాళ్లపై నిరసన

ప్రజాశక్తి-గుడివాడ : పెదఎరుకపాడు వార్డులోని వార్పుప లోని రోడ్డు గొతులు పడి వర్షపు నీరు నిలబడిపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను మున్సిపల్ అధికారులకు తెలిపిన పట్టించుకోక పోవడంతో జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ (ఆర్.కె) అధ్వర్యంలో వర్షంలో మోకాలు మీద నిరసన తెలిపారు. సోమవారం జనసేన అర్‌కె అధ్వర్యంలో స్థానిక పెదఎరుకపాడు వార్డులోని వార్పు వద్దగల రోడ్డు గుంతలమయంతో నీటితో నిడిపోయి, వీధిలైట్లు కూడ లేకపోవడంతో నీటిలో మోకాళ్ళపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అర్‌కె మాట్లాడుతూ వార్పు వద్ద ఉన్నరోడ్డు వల్ల రైల్వే ప్రయాణికులు, విద్యార్థులు, నీటివల్ల మునిగిపోయిన రోడ్డులో పడిపోయి అసుప్రతి పాలైయరన్నారు. అనేక మార్లు ఈ విషయమై అధికారులు దృష్టికి తీసుకు వెళ్ళిన పట్టించుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ విన్నతి పత్రాని అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్ ,నూనె అయ్యప్ప, దివిలి సురేష్, పందిళ్ళ శీను, గంట అంజి, చరణ్ తేజ్, శివ, చరణ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నీటిలో మెకాళ్ళపై నిరసన తెలుపుతున్న దృశ్యం

స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలి : జెసి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : స్పందన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో సకాలంలో పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజితసింగ్ జిల్లా అధికారు లను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శివ నారాయణ రెడ్డిలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి పలు ప్రాంతాల ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించారు. సంబంధిత శాఖల అధికారులను పిలిపించి అర్జీల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజలు వివిధ ప్రాంతాల నుండి ఎంతో శ్రమకోర్చి వ్యయప్రయాసలతో జిల్లా కేంద్రానికి వస్తున్నారని స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ డ్వామా పిడిలుపి ఎస్ ఆర్ ప్రసాద్, జివి సూర్యనారాయణ, డిఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, డీఈవో తహేరా సుల్తానా, డి సి హెచ్ శ్రావణ్ కుమార్,సర్వే భూ రికార్డుల ఏడి రంగారావు, ఐసిడిఎస్ పిడి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, ఉద్యాన అధికారి జే.జ్యోతి,ఐసీడీఎస్ పీడీ సువర్ణ, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళతాం

- టిడిపి, జనసేన నాయకులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ ఒక నియంత పాలకుడులాగా పరిపాలన సాగిస్తున్నాడని టిడిపి, జనసేన పార్లమెంట్ నియోజక వర్గ ఇంఛార్జి లు విమర్శించారు. సోమవారం కొనకళ్ల నారాయణ రావు నివాసంలోజనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి రామకృష్ణ, మచిలీపట్నం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణలతో కలసి నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఒక కుట్ర పూర్వకంగా చంద్రబాబు నాయుడు రిమాండు పంపించారన్నారు. అదేవిధంగా రాష్ట్ర పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రభుత్వ అరాచకాలపై గొంతెత్తే వారిపై అక్రమంగా కేసులో బనాయిస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రజల్లో వైసిపి ప్రభుత్వంకి వస్తున్న వ్యతిరేకతకు రానున్న ఎన్నికల్లో తన ఓడిపోతానని గ్రహించి ఇటువంటి బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని. అదేవిధంగా చంద్రబాబు నాయుడును రిమాండ్ కు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బంద్ ప్రకటించగా రాష్ట్రంలోని అన్ని వర్గాలవారు వ్యాపార వర్తకులు వాణిజ్య షాపులు స్వచ్ఛందంగా మూసివేసి ఈ బంద్ కు మద్దతు ప్రకటించి విజయవంతం చేస్తే వారిపై అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు అరెస్టులు అడ్డంకులు పెట్టిన ప్రభుత్వ అరాచకాలను ఎండగడుతూ ప్రజల తరఫున పోరాడుతామన్నారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ 14 యేళ్ల సీఎంగా పని చేసి రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చిన దార్శనికుడు చంద్రబాబుని చేయని నేరానికి అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు. చంద్రబాబుని అరెస్ట్ చేసినందుకు జగన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి, జనసేన నాయకులు

ఎంపిపికి సన్మానం

ప్రజాశక్తి-పెడన : మండల పరిషత్ అధ్యక్షులు రాజులపాటి వాణి అచ్యుతరావు పదవి స్వీకరణ చేసి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం పాలకవర్గ ఆధ్వర్యంలో సన్మానించారు. పెడన పట్టణంలోని పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ఎంపీటీసీ లు మరియు సర్పంచులు సన్మానం చేసారు. ఈ రెండు సంవత్సరాలు పదవీకాలంలో ఎంపీపీ తమకు ఎంతగానో సహకరిస్తూ వస్తున్నారని అన్నారు. అలాగే తాము కూడా ఆమె ఆదేశానుసారం పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు రాజులపాటి అచ్యుతరావు, ఎంపీడీవో రెడ్డియ్య వైస్ ప్రెసిడెంట్ పరస వాకలమ్మ ఎంపీటీసీలు దావు బైరవలింగం, అంకెం గిరిబాబు, గంధం విజయలక్ష్మి, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

కొండాలమ్మను దర్శించుకున్న ఎంపి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మ వారిని సోమ వారం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి దర్శించుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. దేవస్థాన పాలక మండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. ఎంపీ బాలశౌరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులచే వేద ఆశీర్వాదం నిర్వహించి అమ్మవారి యొక్క శేష వస్త్రముతో సత్కరించి అమ్మవారి యొక్క చిత్రపటాన్ని, ప్రసాదమును అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ వైయస్సార్ పార్టీ నాయకులు పాలేటి చంటి, గొర్ల శ్రీనివాసరావు,, పలువురు పాల్గొన్నారు.

క్రీడల ప్రోత్సాహానికి క్లబ్ చర్యలు అభినందనీయం : కొడాలి

ప్రజాశక్తి-గుడివాడ : క్రీడల ప్రోత్సాహానికి ది గుడివాడ క్లబ్ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక గుడివాడ క్లబ్ శతోత్సవ వేడుకల్లో ఆయన పాలొన్ని షటిల్ పోటిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బ్రిడ్జి గేమ్ లాంటి ఆటలు క్లబ్ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు గెలుచుకోవడం అభినందనీయమన్నారు. మరిన్ని క్రీడలను ప్రోత్సహించేలా క్లబ్ కమిటీ సభ్యులు కషి చేయాలని సూచించారు. అనంతరం షటిల్ పోటీల్లో విజేతలు గుడివాడ క్లబ్‌కు రూ.10వేలు, 2వ బహుమతి రూ.7వేలు, 3వ బహుమతి, 5వేలు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, క్లబ్ ఉపాధ్యక్షుడు గుత్తా నాని, కార్యదర్శి చింతపల్లి ప్రసాదు, కోశాధికారి అడపా జగదీష్(పండు), వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్లబ్‌లో క్రీడాలను ప్రారంభిస్తున్న కొడాలి నాని

కిడ్నీ వ్యాధికి మరొకరు బలి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం చీమలపాడు దళితవాడకు చెందిన కిడ్నీ వ్యాధి బాధితుడు బొబ్బలపాటి పెద కోటయ్య (47) మరణించాడు. గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆదివారం అర్ధరాత్రి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కోటయ్య మృతదేహాన్ని సిపిఎం నేతలు జెట్టి వెంకటేశ్వరరావు, పి ఆనందరావు, ఆళ్ల అమ్మిరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా కిడ్నీ వ్యాధితో ఎ.కొండూరు మండలంలో కిడ్నీవ్యాధిగ్రస్తులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఫ్లోరైడ్, సిలికా వంటి పదార్థాలు అత్యధిక శాతం ఉండడంతో ఎక్కువ మంది కిడ్నీ వ్యాధికి గురవుతున్నారన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

గురజాడ జయంతి 2కె రన్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : మహాకవి గురజాడ అప్పారావు 161వ జయంతి పురస్కరించుకుని ఈనెల 21న జరిగే 2కె రన్ అవగాహనా పోస్టర్‌ను సోమవారం కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆవిష్కరించారు. జాషువా సాంస్కృతిక వేదిక, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, కామ్రేడ్ జిఆర్‌కె – పోలవరపు కళాసమితి, సెప్ట్ ఎహేడ్ ఫర్ ఈక్వాలిటీ, అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం సంయుక్త నిర్వహణలో తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వరకు 2కె రన్ జరుగుతుందన్నారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణలో కలెక్టర్ మాట్లాడుతూ గురజాడ వాడుక భాష ఒరవడికి కృషి చేశారని, సమాజంలో సాంఘిక పరివర్తనకు శ్రీకారం చూట్టారన్నారు. ఈకార్యక్రమంలో జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు, కామ్రేడ్ జిఆర్‌కె పోలవరపు కళాసమితి కార్యదర్శి గోళ్ల నారాయణరావు, నిర్వహణ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుమ్మా సాంబశివరావు, ఎంబివికె కార్యదర్శి క్రాంతి, ఫోరం ఫర్ ఆర్టిస్ట్ టీం సభ్యులు స్ఫూర్తి శ్రీనివాస్, అరసవిల్లి గిరిధర్, తెలుగు షార్ట్‌ఫిలిం అసోసియేషన్ నాయకులు డి.వి.రాజు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు : విజయవాడ

యస్.ఓ.పి. నెం. 27/2023

బిట్వీన్ :
1) దేవరపల్లి మురళీధర్
2) దేవరపల్లి సాయికాక్షిత ... పిటీషనర్స్
అండ్
నిల్ .... రెస్పాండెంట్స్

ఫస్ట్ పిటీషనర్ దేవరపల్లి మురళీధర్ భార్య అయిన దేవరపల్లి సాయి వెంకటలక్ష్మి పేరు మీద డి మ్యాట్ అకౌంట్ నెం.12044029లో 300 షేర్లు టాటా కన్సల్టెన్సీ సర్వీస్ (టిసిఎస్) డిపాజిట్ చేయబడి ఉన్నవి. సాయి వెంకటలక్ష్మి గారు చనిపోయినందున వారసులుగా పిటీషనర్స్ సక్సెషన్ సర్టిఫికెట్ కొరకు పై కోర్టులో దాఖలు చేయగా ది.22-9-2023కి వాయిదా వేసియున్నారు. కావున మా పిటీషనర్స్‌కు వారసత్వ సర్టిఫికెట్ ఇచ్చుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు వున్న యెడల ది.22-9-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ పై కోర్టులో మీ ఆక్షేపణలు తెలియజేయగలరు.

షెడ్యూల్ :
టాటా కన్సల్టెన్సీ 300 షేర్స్ వర్త్ ఆఫ్ రూ.10,25,000 లు. మార్కెట్ వాల్యూ ఇన్ ద నేమ్ ఆఫ్ ది దేవరపల్లి సాయి వెంకటలక్ష్మి. డిమ్యాట్ బ్యాంక్ అకౌంట్ నెం. 12044029.

ఇట్లు
పి.శ్రీనివాస్,
అడ్వకేట్,
సెల్ : 7849770625

పాస్‌పోర్టు పోయినది

మైలవరం దేవుని చెరువకు చెందిన శీలం నాగమణి **W/o** శీలం నాగిరెడ్డి అను నేను ఆగస్టు 16వ తేదీన మైలవరం నుండి విజయవాడ వెళుచుండగా నా పాస్‌పోర్టు పోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు. దొరికిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

చిరునామా :
చిలుకూరి నాగమణి, W/o శంకరరెడ్డి
దేవుని చెరువు, డోర్ నెం.12-393,
మైలవరం, ఎన్‌టిఆర్‌జిల్లా.
సెల్ : 9642866346, 8688441661

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE : BAPATLA

IA.No :154 /2023
IN
OS.No: 123/2010

Between
Nannapaneni Vijaya Lakshmi
.....Petitioner/Plaintiff
V/s
Gottimukkala Parvatamma and others
.....Respondent/ Defendants.

To
R6) Nallmothu srinivasa Rao
S/o Late Hanumantha Rai Hindu ,
aged about 36 years ,Business,
R/o D.No. 29-19-8/8, Flat No.F3,
Mohan bhag Apartments,Dornakal Road,
Suryaraopet, Vijayawada.

పై నెంబరు దావాలో వాది మీ తండ్రి గారిపై దావా వేసి యున్నా రు.సదరు దావాలో మీ తండ్రి గారు మరణించిన తర్వాత మిమ్ములను వారసులుగా చేర్చుటకు ఆలస్యం అయినందున మీ నాన్న గారి పై దావా abate అయిఉన్నది.abate-ment ni set aside చేయమని పిటిషనరు పిటిషన్ ను దాఖలు చేసి యున్నా రు.సదరు పిటిషన్ లో మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.18-09-2023 నకు వాయిదా వేసి యున్నా రు. ఆ రోజున మీరు గానీ, మీ తరపున లాయరు గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ఎదుట మీ ఆక్షేపణలను తెలుప గలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్పు చెప్పెదరు.

వాయిదా తేదీ: 18-09-2023

ఇట్లు
పులిపాక రఘురాం
పిటిషనర్ తరపు న్యాయవాది

మొదటిపేజీ తరువాయి

బంద్ పాక్షికం

కృష్ణలంక సిఐ తోసివేడయంతో కింద పడిపోయిన గద్దెకు స్వల్ప గాయాలయ్యాయి. నున్నలో ధర్నాకు దిగిన టిడిపి, జనసేన నేతలను అదుపులోకి తీసుకొన్నారు. మచిలీపట్నంలో టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ, పలువురు నేతలను గృహ నిర్బంధంలో ఉంచారు. కోనేరు సెంటర్, లక్ష్మీటాకీస్ సెంటర్, బస్టాండ్ సెంటర్లలోని బ్యాంకులు, దుకాణాలను టిడిపి శ్రేణులు మూసి వేయించారు. దీంతో టిడిపి కార్పొరేటర్లు నాగరాము, మరకాని సమతాకీర్తి, దేవరపల్లి అనిత, అన్నం ఆనంద్‌లతోపాటు పలువురిని అరెస్టు చేసి ఇనకుదురుపేట, చిలకలపూడి స్టేషన్‌లకు తరలించారు. పెడన, గుడివాడ తదితర ప్రాంతాల్లో రోడ్లపైకి వచ్చిన పలువురు నాయకులను, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. పెనమలూరులో బోడే ప్రసాద్ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు సామూహిక నిరహారదీక్ష చేశారు. ఒక పక్క వర్షం, మరో పక్క టిడిపి బంద్ పిలుపుతో పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ప్రయివేటు సంస్థల కార్యకలాపాలు యధావిధిగానే సాగాయి. కొన్నిచోట్ల షాపింగ్ మాల్స్, వాణిజ్య సముదాయాలు, షాపులు, ఇతర దుకాణాలు పాక్షింగా మూత పడ్డాయి.

భారీ వర్షం

బంటుమిల్లిలో 32.4, నాగాయలంకలో 24.8, ఘంటసాలలో 23.4, మొవ్వలో 23.2, పమిడిముక్కలలో 22.8, అవనిగడ్డలో 13.4, చల్లపల్లిలో 13.2, మోపిదేవిలో 10.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఎన్‌టిఆర్ జిల్లాలో సగటున 38.48 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా మొత్తంగా 769.6 మిల్లీమీటర్ల వర్ష కురిసింది. అత్యధికంగా ఇబ్రహీంపట్నం మండలంలో 89.4 మిమీ, అత్యల్పంగా విసన్నపేట మండలంలో 1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. విజయవాడ రూరల్ 86.4, విజయవాడ తూర్పు 86.2, సెంట్రల్ 85.4, ఉత్తర మండలం 85.4, పశ్చిమం 85.4, జి కొండూరు మండలంలో 35.8, చందర్లపాడు 34.2, నందిగామ 32.6, పెనుగంచిప్రోలు 25.8, కంచికచర్ల 24, జగ్గయ్యపేట 18.4, వీరులపాడు 17.2, వత్సవాయి 15.2, మైలవరం 15, గంపలగూడెం 14.4, తిరువూరు 8.6, ఎ కొండూరు 7.2, రెడ్డిగూడెం మండలంలో 2 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

కొండచరియలతో భయభ్రాంతులు

కొండ చరియలు పడటం చూసి తన వాహనాన్ని వదిలేశాడు. దీంతో అతని వాహనం కూడా ధ్వంసమైంది. మరో ముగ్గురి ద్విచక్ర వాహనాలు కొండ చరియల తొలగింపులో బయటపడ్డాయి. సంఘటనా స్థలాన్ని మంత్రి కొట్టు సత్యనారాయణ, పశ్చిమ ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాసరావు పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. దుర్గగుడి ఇఒ డి.భ్రమరాంబ, ఆలయ కమిటీ చైర్మన్ కర్నాటి రాంబాబు, దేవాలయ ఇంజినీరింగ్ అధికారులు, వెస్ట్ ఎసిపి కె.హనుమంతరావు, సిఐ సురేష్‌రెడ్డి, వన్‌టౌన్ ట్రాఫిక్ సిఐ సుధాకర్, ఆలయ ఇంజినీర్లు కోటేశ్వరరావు, రమాదేవి తదితరులు వెంటనే అక్కడికి చేరుకుని ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నారు. పొక్లయినర్ సాయంతో కొండ చరియల తొలగింపు చర్యలను పర్యవేక్షించారు. దుర్గగుడికి వెళ్లే రహదారిని రెండు వైపులా మూసివేశారు.

బతికి బయటపడ్డాం : జి.వెంకటలక్ష్మి, చిరు వ్యాపారి

పశ్చిమ నియోజకవర్గంలో నివసిస్తూ పతిరోజూ బతుకు తెరువు కోసం దుర్గగుడి కేశఖండన శాల (సబ్ వే) పక్కన జి.వెంకట లక్ష్మి, చంటమ్మ, రవణమ్మ చిన్నపాటి చెక్కపెట్టలో కొబ్బరికాయలు, చీరలు, జాకెట్లు, పూలు తదితర వాటిని విక్రయించుకుంటుంటారు. అయితే సోమవారం ఉదయం వర్షం పడుతుండటంతో వారు ఆలస్యంగా అక్కడికి వచ్చారు. తాము వ్యాపారం చేసే ప్రాంతంలో కొండ చరియలు విరిగిపడటం చూసి బతికి బయటపడ్డామని ఊపిరిపీల్చుకున్నారు. తాము ప్రతిరోజూ కొండ చరియలు పడినచోటే వ్యాపారం చేస్తుంటామని, ఈరోజు వర్షం పడటంతో రాలేదని చిరు వ్యాపారి జి.వెంకట లక్ష్మికి వివరించింది. అయితే తాము అక్కడ పెట్టిన సుమారు రూ.10 వేల విలువైన సరుకుకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేసింది.

స్పందనలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుడి గ్రామంలో 15 సెంట్ల గ్రామ కంఠం భూమి స్థలమని, పంచాయితీ వారు ఆ స్థలాన్ని ఖాళీ చేయాలని ఒత్తిడి తీసుకురావడంతో ఎన్నోసార్లు సంబంధిత అధికారులకు చెప్పుకున్నా న్యాయం జరగటం లేదని ఫిర్యాదుదారుడు జెసికి తెలిపాడు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేయిస్తామని జెసి తెలిపారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ గీతాభాయిని జెసి ఆదేశించారు.

14న పెన్షనర్ల అదాలత్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గుంటూరు ఇపిఎఫ్ కార్యాలయ పరిధిలోని కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో గల భవిష్యనిధి పెన్షనర్ల ఫిర్యాదులు, దుర్యాప్తులను ఈనెల 14వ తేదీ ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పెన్షనర్ల అదాలత్‌లో సమర్పించుకోవచ్చని భవిష్యనిధి గుంటూరు ప్రాంతీయ కార్యాలయ కమిషనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యనిధి కార్యాలయంలో జరిగే ఈ అదాలత్‌లో నేరుగా పాల్గొన వచ్చని లేదా ఆన్‌లైన్ పద్ధతిలో ఈమెయిల్, వాట్సాప్ ద్వారా లేదా వెబ్‌ఎక్స్ ఐడి, పోస్టు ద్వారా కూడా ఫిర్యాదులను పంపుకోవచ్చని పేర్కొన్నారు. కార్యాలయ పని దినాల్లో ల్యాండ్‌లైన్ నెంబర్లలో తమ కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈమెయిల్ : ro.guntur@epfindia.gov.in, వాట్సాప్ నెం : 9494657469, ల్యాండ్ లైన్ నెంబరు : 0863-2344106, 0863-2232921, వెబ్‌ఎక్స్ ఐడి : 26442506930, పాస్‌వార్డ్ : epfo@1234 ద్వారా పెన్షనర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE : BAPATLA

IA.No : 934 /2023
IN
OS.No: 123/2010

Between :
Nannapaneni Vijaya Lakshmi
......Petitioner/Plaintiff
V/s,
Gottimukkala Parvatamma and others
.....Respondent/ Defendants.

To
R6)
Nallamothu srinivasa Rao
S/o Late Hanumantha Rao Hindu ,aged about 36 years ,Business,
R/o D.No. 29-19-8/8, Flat No.F3,
Mohan bhag Apartments,Dornakal Road,
Suryaraopet, Vijayawada.

పై నెంబరు దావాలో వాది మీ తండ్రి గారిపై దావా వేసియున్నారు. మీ తండ్రి గారు మరణించినందున మిమ్ములను ఆయన వారసునిగా చేర్చుటకు పిటిషను దాఖలు చేసియున్నా రు.సదరు పిటిషన్ లో మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.18-09-2023 నకు వాయిదా వేసి యున్నా రు. ఆ రోజున మీరు గానీ మీ తరపు న్యాయవాది గారు గానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణల ను తెలుపగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్పుచెప్పెదరు.

వాయిదా తేదీ: 18-09-2023

ఇట్లు
పులిపాక రఘురాం
పిటిషనర్ తరపు న్యాయవాది

Order 21 Rule 52 CPC
IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, GUDIVADA
EP 12/2022 in OS 163/2018

Between :
Byreddi Venkateswswara Reddy ... DHR
And
Shaik Munvar S/o Shaik Mohiddin, Retired Deputy Tahsildar in Movva Mandal, Tahsildar Office, Now Residing at H.No. 30-24-185-1, Kothavanthena, Durga Agraharam, Vijayawada Post, Vijayawada JrCJ. ... JDR

యీ నెంబరు EP లో JDR కు Order 21 Rule 52 CPC నోటీసు నిమిత్తం ది. 6-10-2023వ తేదీకి వాయిదా వున్నది. కనుక వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు JDR పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

వాయిదా : ది.6-10-2023

గుడివాడ
11-9-2023

మాతంగి రామచంద్రరావు,
అడ్వకేట్ ఫర్ డిహెచ్ఆర్,
గుడివాడ.
సెల్ : 9347375851

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE : BAPATLA

IA.No : 153 /2023
IN
OS.No: 123/2010

Between :
Nannapaneni Vijaya Lakshmi
......Petitioner/Plaintiff
V/s,
Gottimukkala Parvatamma and others
......Respondent s./Defendants.

To
R6)
Nallamothu srinivasa Rao
S/o Late Hanumantha Rao Hindu ,aged about 36 years ,Business,
R/o D.No. 29-19-8/8, Flat No.F3,
Mohan bhag Apartments,Dornakal Road ,
Suryaraopet, Vijayawada.

పై నెంబరు దావాలో వాది, మీ తండ్రి గారిపై మరియు ఇతరులపై దావా వేసి యున్నారు. దావా పెండింగ్‌లో ఉండగా మీ నాన్న మరణించి నందున మిమ్ములను వారసునిగా చేర్చుటకు ఆలస్యం అయినది.సదరు ఆలస్యమును CONDONE చేయమని కోరుచూ పిటిషన రు SEC.5 పిటిషన్ దాఖలు చేసి యున్నారు.సదరు పిటిషనులో మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.18-09-2023 వ తేదీన వాయిదా వేసి యున్నా రు. వాయిదా రోజున మీరు గానీ,మీ తరపున లాయరు గారు గానీ హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్పు చెప్పెదరు.

వాయిదా తేదీ: 18-09-2023

ఇట్లు
పులిపాక రఘురాం
పిటిషనర్ తరపు న్యాయవాది

IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT : AMARAVATHI
A.S.NO. 123 of 2021

Between : .
Sri Bobba Ratna Sekhar, S/o. B.Ramesh Babu, R/o. Mustabad village Gannavaram Mandal, Krishna District.
... Petitioner/Appellant
AND
M/s. BHARGAV REAL CON PVT LTD.,
...Respondent

TO
M/S. BHARGAV REAL CON PVT LTD., having its registered office at 29-37-138. 2nd floor, Canara Bank Building, Eluru Road,Vijayawada-520002, Rep.by its Managing Director.

NOTICE

Itis hereby informed that Sri Bobba Ratna Sekhar, S/o. B.Ramesh Babu, R/o. Mustabad village Gannavaram Mandal,Krishna District., has filed A.S.123/2021 on the file of the Hon'ble High court of A.P., Amaravathi questioning the judgment and decree dated 01.12.2019 passed in O.S. No.3/2013 on the file of 2nd Addl.District Judge, Amalapuram, .East Godavari District.

The Hon'ble High Court has permitted the appellant to take out substituted service of notice to the Respondent i.e., M/s. Bhargav Real Con Pvt. Ltd., by way of paper publication.

Therefore, please take notice that you M/s. Bhargav Real Con Pvt. may appear before the Hon'ble High Court of Andhra Pradesh in A.S.No.123/2021 either personally or through an Advocate as otherwise the Hon'ble High Court will proceed with hearing of the Appeal by setting you exparte.

(By order of Hon'ble Court)

R.K.ACHARYULU
Counsel for the Appellant
Amaravathi,

టిడిపి బంద్ ప్రశాంతం

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడానికి నిరసిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు కృష్ణాజిల్లాలో బంద్ ప్రశాంతంగా జరిగింది. వ్యాపారసంస్థలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయలు, విద్యాసంస్థలు, సినిమాహల్స్ బందుకు పూర్తిగా మూతపడ్డాయి. టిడిపి, జనసేన పార్టీ నాయకులను పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ప్రజాశక్తి-గుడివాడ :గుడివాడలోని వ్యాపారస్థులు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయలు, విద్యసంస్థలు, సినిమా హల్స్ బందుకు పూర్తిగా మూత పడ్డాయి, పట్టణంలో ఎంటు వంటి సంఘటనలు చేటు చేసుకోకుండా బందు ప్రశాతంగా నిర్వహించారు. టిడిపి ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావును హౌస్ అరెస్టు చేశారు. పట్టణంలో షాపులను మాయిస్తున్న టిడిపి, జనసేన నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అలాగే టిడిపి నాయకుడు వెనిగండ్ల రామును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాము అరెస్టును తెలుసుకున్న అయన వర్గీయులు 2టౌన్ **ప్రజాశక్తి-గన్నవరం** : గన్నవరం పట్టణంలో సోమవారం టిడిపి నాయకులు చేపట్టిన బంద్ విజయవంత`మైంది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. షాపులు మూయించిన టిడిపి శ్రేణులను అరెస్టు చేశారు. ప్రైవేటు, ప్రభుత్వ స్కూళ్లు, పాఠశాలలో కళాశాలలో టిడిపి నాయకులు బంద్ చేయించారు. అదేవిధంగా బ్యాంకులన్నింటిని మూయించారు. టిడిపి నాయకులు కేహెచ్ కోటేశ్వరరావు, రమాదేవి ఈ కార్యక్రమం నిర్వహించారు. షాపులన్నీ మూతపడడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ బస్సులు పాక్షికంగా తిరిగాయి. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన బంద్ విజయవంతమైనది. ప్రభుత్వ ప్రైవేటు వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బందుకు సహకరించారు. ప్రైవేట్ విద్యాసంస్థలు పాఠశాలకు సెలవు ప్రకటించారు. ఆర్టీసీ మెడికల్ షాపులు మినహా బందుకు అందరూ సహకరించారు. టిడిపి ముఖ్య నేతలను ముందుగానే పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎంపిపి కోట విజయ రాధిక, ఎంపిటీసీ సభ్యులు కొడాలి స్వప్న, సీనియర్ నాయకులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బంద్ విజయవంతమైంది. చల్లపల్లి మండల వైస్ ఎంపిపి మండల పార్టీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నిడమానూరు దిలీప్ కుమార్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నభి ఘోరీ, వాణిజ్య విభాగం నాయకులు జల్లూరి ప్రసాద్ తదితరులను ముందుగానే పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు తరలించారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : ఉయ్యూరు మండలంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. మండల పరిధి కాటూరు, ముదునూరు ఇతర గ్రామాల్లో దుకాణాలు, బ్యాంకులు మూతపడ్డాయి. ప్రైవేటు పాఠశాలలు శెలవు ప్రకటించి బంద్ పాటించారు. దుకాణాలను మూసి సహకరించాలని పార్టీ నాయకుల కోరిక మేర స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ముదునూరులో గ్రామ పార్టీ అధ్యక్షుడు దూసర అజయ్‌కుమార్, మహిళా నాయకురాలు పాలడుగు మాధవి, సురేశ్ మహేశ్ తదితరులు పాల్గొని బంద్ జయప్రదం చేశారు. ఉయ్యూరులో బంద్ సహకరించాలని షాపులు, బ్యాంకుల వారిని కోరుతున్న పార్టీ నాయకులు అజ్మతుల్లా, చక్కాసుబ్బారావు, అప్పలనాయుడు, నరేశ్ తదితరులను ఎస్సై వీరప్రసాద్ అడ్డగించి పోలీస్ స్టేషన్ కు తరలించి సాయంత్రం వరకు నిర్బంధించారు. గహ పార్టీ నాయకులను పోలీసులు గహనిర్బంధం చేశారు. చినఓగిరాలలో మండల పార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబ

అవనిగడ్డలో...

రావు, ఆకునూరులో సర్పంచ్ గోలి వసంతకుమార్, కారులో పలువురు నాయకులను నిర్బధించారు. అలాగే పార్టీ కార్యాలయంలో నాయకులు నిరసన తెలి పారు. నల్లబ్యాడ్జీలు ధరించి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలతో హెూరెత్తిం చారు. కూనపరెడ్డి వాసు, జంపాన పూర్ణచంద్రరావు, ఖుద్దూస్, కౌన్సిలర్ పంద్రాజు సుధారాణి, రఫీ, శ్రీనివాసరావు, పలువురు మహిళలు నిరసనలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డలో బందు ప్రశాంతంగా జరిగింది. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు ల ఆధ్వర్యంలో అవనిగడ్డ లోని వ్యాపార సంస్థలు వాణిజ్య సముదాయాలు బ్యాంకులు మూతపడ్డాయి. ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించక ప్రభుత్వ విద్యాసంస్థలను ఆ పార్టీ నాయకులు వెళ్లి మూయించారు. అయితే ఆర్టీసీ బస్సులు నడపడంతో వాటి నీ ఆపిచ్చేందుకు ప్రయత్నం చేసిన టిడిపి నాయకులు జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు లుక్కా శ్రీనివాసరావు షేక్ బాబావాలి తో పాటు పలువురను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. అయినప్పటికీ మండలి వెంకట్రాం శేషుబాబు ఆధ్వర్యంలో టిడిపి జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పురవీధులలో తిరుగుతూ బందుకు సహకరించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, మండల ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు బచ్చు రఘునాథ ప్రసాద్, ఘంటసాల కన్నయ్య, మేడికొండ వినయ్, లింగం బాబురావు, జనసేన పార్టీ నాయకులు తుంగల నరేష్, గుగ్గిలం అనిల్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :** ప్రజాసంక్షేమంతో పాటు రాష్ట్రాభివద్ధికి పాటుపడిన మచ్చలేని వ్యక్తి చంద్రబాబు నాయుడు అని, ఆయనను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్మనారాయణ ప్రసాద్ అగ్రహం వ్యక్తం చేశారు. హనుమాన్ జంక్షన్లో సోమవారం టీడీపీ నేతలు మూల్పూరు వెంకటరత్నం, మెనివ్వా వెంకటేశ్వరరావు, మండాది రవీంద్ర, వడ్డేల్లి లక్ష్మి తదితరులతో కలిసి ఆయన బంద్లో పాల్గొన్నారు. ఈనేపథ్యంలో బస్టాండ్ వద్ద నిరసన చేస్తున్న టీడీపీ శ్రేణులను పోలీసులు స్టేషన్కు తరలించారు. ముఖ్య నాయకులను అరెస్ట్ చేసినా ద్వితీయ శ్రేణి నాయకులు, తెలుగుమహిళల అధ్వర్యంలో బ్యాంకులు, పోస్టాఫీస్ తదితర ప్రభుత్వ కార్యాలయాలను కార్యకర్తలు మూయించివేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరి శ్రీనివాస్, గార్లపాటి రాజేశ్వరరావు, రమేష్, పొట్లూరి ఫణీంద్ర, సూరపనేని రంగారావు, కొత్తపల్లి అధ్యక్షుడు వల్లూరిపల్లి నాని, పొట్లూరి సుధాకరరావు, పాల్గొన్నారు. వీరవల్లిలో బ్యాంకులను, పాఠశాలలను టీడీపీ కార్యకర్తలు మూసి వేయించారు. ఈ కార్యక్రమలో వీరవల్లి ఉపసర్పంచ్ లంక అజయ్, కలపాల చిన్ని, లింగునేని శ్రీనివాసరావు, షేక్ సుభాని, జోజి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు. రేమల్లెలో వర్షం పడుతున్నా లెక్కచేయక పారిశ్రామికవాడకు వెళ్లే ప్రధాన రహదారిని దిగ్బంధనం చేయడంతో పాటు పరిశ్రమలను, దుకాణాలను మూసివేయించారు. అధ్యక్షుడు యనమదల శ్రీనివాసరావు, గుడివాడ విజయానంద్, కలపాల రాధాకష్ణ, కొనకళ్ల దుర్గారావు, కుమార్ పాల్గొన్నారు. ఇలా ఉండగా బంద్ పాటించవద్దని పోలీసులు స్కూళ్ళ, బ్యాంకులు, వ్యాపారసంస్థల వారిని కోరి అక్కడ కాపాలా ఉన్నారు. **ప్రజాశక్తి-పెడన** : టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కాగిత కష్ణ ప్రసాద్ ను పోలీసులు గహ నిర్బంధంలో ఉంచారు. టిడిపికి జనసేన పార్టీ కూడా మద్దతు పలికింది. ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు ఎడ్లపల్లి రామ సూర్య ఆధ్వర్యంలో బంటుమిల్లి మండలం నాగేశ్వరరావు పేట లో గహ నిర్బంధంలో ఉన్న కాగిత కష్ణ ప్రసాద్ కు సంఘీభావం తెలిపారు. తరుణ పట్టణంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో యక్కల శ్యామలయ్య వహాబ్ ఖాన్ బెజవాడ నాగరాజు తదితరులు బందు నిర్వహించారు. వ్యాపార సంస్థలు పాఠశాలలు ఇతర సంస్థలు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు. పెడన మండలానికి సంబంధించి ఆ పార్టీ అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్ ఆధ్వర్యంలో జడ్పిటిసి అర్జ వెంకట నగేష్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ తదితరులు బంద్ నిర్వహించారు. కొంకేపూడి వద్ద వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : పమిడిముక్కల మండలంలోని పమిడిముక్కల, లంకపల్లి, కపిలేశ్వరపురం, మంటాడలలో టిడిపి నాయకులు బంద్ చేశారు. షాపులు, పాఠశాలలు, బ్యాంకులు మూయించారు. సీఐ చలపతిరావు పరిస్థితిని పర్యవేక్షించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మైనేని నరేంద్ర, లింగమనేని రామారావు, తోడేటి ముత్తయ్య శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు బంద్‌లో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల** : ఘంటసాల మండలంలోని టిడిపి శ్రేణులు స్వచ్ఛందంగా బందుకు సహకరించాలని సోమ వారం పలు విద్యాసంస్థలను, వ్యాపార సంస్థలను నాయకులు కోరారు. ఈ నేపథ్యంలో బందుకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఘంటసాల ఎస్సై కె.శ్రీనివాస్ టిడిపి నేతలను ముందస్తుగా అరెస్టు చేశారు. ఘంటసాల, శ్రీకాకుళం గ్రామాలకు చెందిన టీడీపీ నేతలు అయినపూడి భాను ప్రకాష్, గొర్రెపాటి వెంకట రామకష్ణ, తాడికొండ చిన్న, మేకా శ్రీనివాసరావు, గొర్రెపాటి శ్రీనివాస్ లను ఘంటసాల పోలీస్ స్టేషన్ కు తరలించారు.

గుడివాడలో...

ఘంటసాలలో..

హనుమాన్‌జంక్షన్‌లో..

పమిడిముక్కలలో...

ఉయ్యూరులో...

గన్నవరంలో...

చంద్రబాబు అరెస్టుతో టిడిపి కార్యకర్త మృతి

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి అధినేత చంద్ర బాబు అరెస్టుతో కలత చెంది టిడిపి కార్యకర్త యార్లగడ్డ శ్రీని వాసరావు గుండె`పోటుతో మర ణించాడు. సోమవారం గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామానికి చెందిన యార్లగడ్డ శ్రీనివాసరావు తెల్లవారు జామునా గుండె పోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయన మృతి వార్త తెలుసుకున్న టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము మోటూరు వెళ్ళి కుటుంబ సభ్యులను పర్మామరించారు.

చంద్రబాబుతో శ్రీనివాసరావు(ఫైల్)

144 సెక్షన్ కట్టుదిట్టంగా అమలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రతిపక్ష నేత చంద్రబాబును రిమాండ్ కు పంపిన దష్ట్యా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డి ఆర్ ఓ ఎం వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో నిర్వహించి శాంతిభద్రతలు, ఎన్నికలు, ఈ-పంట నమోదు జిఈ ఆర్, నీటిపారుదల, బాలికలు, గర్భవతులలో రక్తహీనత నివారణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ని రిమాండ్ లో ఉంచినందున శాంతి భద్రతల దష్ట్యా జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు ఎక్కడ గుమి కూడకుండా 144 సెక్షన్లు పకడ్బందీగా అమలు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ నిర్వహణకు వసతులు ఉన్నాయా లేదా గమనించి తనిఖీ నివేదిక పంపాలన్నారు. అలాగే హేతుబద్ధీకరణ ప్రకారం పోలింగ్ కేంద్రాలు సరిగా ఉన్నాయా లేదా పరిశీలించాలని ఇందుకు సంబంధించి మార్పు చేసే ప్రతిపాదనలు ఏమైనా ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగే సమావేశంలో చర్చించి రికార్డు చేయాలని రెండు రోజుల్లో నివేదిక పంపాలని సూచించారు.ఓటరు నమోదు, తొలగింపులు చేర్పులు మార్పులకు సంబంధించి ఫారం 6,7,8 లను పరిశీలించి త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ విషయము రాజకీయ పార్టీల ప్రతినిధులకు కూడా తెలియజేయాలన్నారు. జిల్లాలో పీఎం కిసాన్ పథకానికి భూమిని అనుసంధానం చేసే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ గోదాముల కోసం సరైన స్థలాలు గుర్తించాలన్నారు. బాలికలు, గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను గుర్తించి వారికి కావలసిన ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, పోషకాహారాన్ని అందించేందుకు డీఈవో డిఎంహెచ్వో ఐసిడిఎస్ అధికారులు సంయుక్తంగా కషి చేయాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో ఆర్డీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఫ్లెక్సీ హోర్డింగ్‌లు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : హనుమాన్ జంక్షన్ ప్రధాన కూడలిలో నాలుగు ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీ హెూర్డింగ్లు వల్ల ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాఇయ.కొందరు వ్యాపార ప్రకటనల కోసం, రాజకీయపరమైన ఫ్లెక్సీలను విజయ వాడ గుడివాడ నూజివీడు ప్రధాన రహదా రులకు ఇరువైపులా ఉన్న భవనాలపై ఏర్పాటు చేసిన హెూల్డింగ్లకు భారీ ఫ్లెక్సీలను కట్టడం జరిగింది. అయితే సోమవారం ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో హఠాత్తుగా హెూల్డింగి గాలికి ఒరిగిపడి ఫ్లెక్సీలు చిరిగి పోయి, అక్కడే ఉన్నా వాహన దారులు భయాం దోళనకు గురయ్యారు. చిరిగిన ఫ్లెక్సీలు రహదారికి ఇరువైపులా ఉన్న విద్యుత్ వైర్లపై పడి భారీ ప్రమాదాలు సంభ`వించే అవకాశాలు ఉన్నాయని అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను హెూల్డింగ్లపై ఉంచ`కుండా తొలగించాలని స్థానికులు ఆరోపి స్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోకుండా ఎలాంటి ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకుంటే బాగుంటుందని హనుమాన్ జంక్షన్ పలు దుకాణాలకు చెందిన నిర్వాహకులు కోరుతున్నారు.

నీటిని సద్వినియోగం చేసుకోవాలి : ఎస్‌ఇ

ప్రజాశక్తి-విజయవాడ

ప్రస్తుతం అడపాదడపగా కురుస్తున్న వర్షాలు...గత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కాలువల చివర భూములకు కూడా నీటిని అందించడానికి రైతులు నీటిని తగిన జాగ్రత్తగా వినియోగించుకోవాలని విజయవాడ నీటిపారుదలశాఖ పర్యవేక్షక ఇంజినీర్ (ఎస్‌ఇ) టిజెహెచ్ ప్రసాద్‌బాబు కోరారు. సోమవారం ఆయన తన చాంబర్‌లో మీడియాతో మాట్లాడుతూ... కృష్ణా ఆయకట్టు పరిధిలో దాదాపు 90 శాతకు పైగా వరినాట్లు పూర్తి అయ్యాయని అన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ వరి నాట్ల సీజన్‌లో నీరు ఎంతో అవసరమన్నారు. గత నెల మొత్తం వర్షాభావం ఏర్పడటం, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంటలు మొత్తం కళకళలాడుతున్నాయని అన్నారు. తెలంగాణాలోని ఆయా పాయల నుంచి వస్తున్న నీటితో ప్రకాశం బ్యారేజి వద్ద నీరు కళకళలాడుతుందని అన్నారు. అదనంగా వస్తున్న నీటిని మొత్తాన్ని బందర్, ఏలూరు, రైవస్ కాలువలకు పంపించడం జరుగుతుందన్నారు. కీసర, పాలేరు, ఒజినేపల్లి తదితర ప్రాంతాల నుంచి 14000 క్యూసెక్కుల వాటర్ వస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని పంటల అవసరాల రీత్యా ఆయా కెనాల్స్‌కు 11,328 క్యూసెక్కుల వాటర్‌ను విడుదల చేస్తున్నట్లు ఎస్‌ఇ తెలిపారు. కెనాల్స్ ద్వారా వచ్చే నీటిని వృధా చేయకుండా, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు కెనాల్స్‌ను పర్యవేక్షిస్తూ ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఎస్‌ఇ ప్రసాదబాబు తెలిపారు.

డ్రాగన్ బోట్ పోటీలకు కెబిఎన్ విద్యార్థి

ప్రజాశక్తి-వన్‌టౌన్: వాటర్ స్పోర్ట్స్‌కి సంబంధించిన కానోయింగ్ - కాయకింగ్ (బోటింగ్) విభాగంలో తమ కళాశాల విద్యార్థి ఈ. వీరబాబు ఉత్తరఖండ్‌లో జరిగే జాతీయ స్థాయి సీనియర్ విభాగంలో పోటీ చేసేందుకు ఎంపికయ్యాడని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు తెలిపారు. ఇటీవల జరిగిన ఆంధ్ర రాష్ట్ర స్థాయిలో జరిగిన 500 మీటర్ల బోటింగ్‌లో కాంశ్య పతకాన్ని సాధించి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో సోమవారం విద్యార్థిని, అతనిని ప్రోత్సహించిన కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి. హేమచంద్రరావుని కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి భాగ్యకుమార్, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ కష్ణవేణి తదితరులు వీరబాబును అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న యాజమాన్యం

ఉపాధ్యాయిని అనసూయకు సత్కారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: కొత్తపేటలో గల ఎస్‌కెపివి హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ సిబ్బందిలో సుమారు 90 శాతం మంది ప్రభుత్వంతో పాటు ఇతర సంస్థల నుంచి అవార్డులు, రివార్డులు పొందిన వారే ఉన్నారని ఆ కమిటీ అధ్యక్షులు చిట్టూరి ఆనంద రామసుధాకర్ చెప్పారు. హిందూ హైస్కూల్లో నేచురల్ సైన్స్ ఉపాధ్యాయునిగా గత 30 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న మంచాల అనసూయ ఎన్టీఆర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా విద్యాశాఖచే అవార్డు పొందిన నేపథ్యంలో పాఠశాల ఆవరణలో పాలకవర్గ సభ్యులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోశాధికారి గొళ్ళ బాబా విజయకుమార్, పాఠశాల కార్యదర్శి కెవిఎల్‌వి మోహన్‌రావు, ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యాయుల ప్రతినిధి చిట్టా రాజశేఖర్, ఎన్‌సిసి అధికారి బి.బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు.

45వ డివిజన్‌లో సిపిఐ నిరసన

ప్రజాశక్తి-భవానీపురం: విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 45వ డివిజన్ కబేళా సెంటర్ వద్ద భగత్ సింగ్‌నగర్‌లో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి పల్లపు ఇళ్లు, రోడ్లు జలదిగ్బంధమయ్యాయి. ఈ విషయమై అనేకసార్లు స్థానిక ప్రజలతో కలిసి సిపిఐ నాయకులు కార్పొరేటర్‌కు, అధికారులకు విన్నవించినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు పంచదార్ల దుర్గాంబ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక మహిళలతో కలిసి నీట మునిగిన రోడ్ల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దుర్గాంబ మాట్లాడుతూ కార్పొరేటర్ నిర్లక్ష్యం కారణంగా కబేళా ప్రాంతం నీట మునిగిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

విద్యార్థులకు సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం : ఎస్‌ఎఫ్‌ఐ

యాత్రకు స్వాగతం పలుకుతున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-గంపలగూడెం: విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు విమర్శించారు. గత ఐదు రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ చేపట్టిన సంఘర్షణ యాత్ర సోమవారం గంపలగూడెం చేరుకుంది. యాత్రకు ప్రజాసంఘాల నాయకులు జి.సీతారామిరెడ్డి, జానపాటి వెంకటేశ్వరరావు, ఎం.వెంకటరెడ్డి యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కెజిబీవీ, ఏపీ మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సందర్శించి విద్యార్థులతో మాట్లాడినట్లు వివరించారు. విద్యార్థులు పలు సమస్యలు తమ దృష్టికి తెచ్చారన్నారు. ఇంకా అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, దుస్తులు, బూట్లు, తదితర సౌకర్యాలు అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యాక్సిస్ మ్యూచువల్ ఫండ్‌పై క్యాంపెయిన్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

ప్రయివేటు సంస్థలలో అగ్రగామిగా ఉన్న యాక్సిస్ మ్యూచవల్ ఫండ్ వినూత్న ప్రచారంతో వినియోగదారుల కోసం వివిధ పథకాలను తీసుకువచ్చినట్లు సంస్థ సీఈవో బి.గోపీ కుమార్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు వీలుగా శక్తివంతమైన క్యాంపెయిన్ సోచా సంఝూ రిస్క్ పేరుతో వివిధ ప్రాంతాలలో అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు మ్యూచువల్ ఫండ్‌పై అవగాహన కల్పించడంతో పాటు, వారి అవసరాలను ఏవిధంగా తీర్చుకోవచ్చునో కూడా తెలియచేస్తున్నామని తెలిపారు.

ఎస్‌బిఐ లైఫ్ ఫైనాన్షియల్ ఇమ్యూనిటీపై ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:

వినియోగదారులకు బీమా గురించి తెలియచేసేందుకు ఎస్‌బిఐ లైఫ్ ఫైనాన్షియల్ ఇమ్యూనిటీ స్టడీ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ ఇన్‌ఛార్జి కెవిఎస్ సాంబశివరావు తెలిపారు. వినియోగదారులు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా వారు ఏవిధంగా బీమా చేసుకుంటే లబ్ది పొందుతారో తెలియచేసేందుకు ఎస్‌బిఐ లైఫ్ ఫైనాన్షియల్ ఇమ్యూనిటీ స్టడీ 3.0 పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 68 శాతం మంది వినియోగదారులు బీమా సౌకర్యం కలిగి ఉన్నారని, అయితే ఇంకా ఎక్కువ మందికి ఎస్‌బిఐ బీమా గురించి తెలియచేయాలన్నది ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఎక్కువ మంది వినియోగదారులు బీమా రక్షణ కావాలని కోరుకుంటున్నారని అటువంటి వారికి తమ సంస్థ పూర్తి సౌకర్యాన్ని కలిగిస్తుందని తెలిపారు.

రోడ్డు అధ్వానం

ప్రజాశక్తి-వత్సవాయి

మండలంలోని వత్సవాయి కొత్త వేమవరం, పాత వేమవరం వెళ్లే ఆర్అండ్‌బి రహదారి అధ్వానంగా తయారైంది. నిత్యం రద్దీగా ఉండే రహదారి గోతులమయంగా ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం ఉండటంతో కొత్తగూడెం, ఖమ్మం, భద్రాచలం, వైరా, తదితర ప్రాంతాల నుంచి యాత్రికులు ఈ రహదారి గుండా ప్రయాణిస్తుంటారు. వత్సవాయి చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా పెనుగంచిప్రోలు మీదుగా విజయవాడ వెళుతుంటారు. రోడ్డు అధ్వానంగా ఉండటంతో ప్రయాణికులు, చిరు వ్యాపారులు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా రోడ్డు బాగు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బంద్‌తో టిడిపి పరువు పోయింది : విష్ణు

ప్రజాశక్తి-విజయవాడ: స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో ఆధారాలతో సహ ప్రతిపక్ష టిడిపి నేత చంద్రబాబు దొరికితే.. ఏం లేదని పచ్చ నేతలు బుకాయించడం సిగ్గుచేటని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. తన కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మల్లాది విష్ణు మాట్లాడారు. చంద్రబాబు గత ఐదేళ్ల పాలన రాష్ట్రాన్ని కుంభకోణాలకు కేరాఫ్ గా మార్చిందని విమర్శించారు. అమరావతి సహా అన్ని ప్రాజెక్టులలోనూ తెలుగుదేశం దొంగలు పడి

నిలువునా దోచుకున్నారని ఆరోపించారు. జన్మభూమి కమిటీల పేరుతో కింది స్థాయి నాయకులు ప్రజల రక్తాన్ని పీల్చేస్తే.. మంత్రుల నుంచి ముఖ్యమంత్రి వరకు స్కాంలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. చివరకు వాస్తవాలను ప్రజలకు తెలిపే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వంపై బురదచల్లుతున్నారని నిప్పులు చెరిగారు. ఆర్థిక నేరానికి సంబంధించి బలమైన ఆధారాలతో సహా బాబు దొరికిపోతే.. దానిని కక్షపూరిత చర్యగా ఏవిధంగా మాట్లాడతారన్నారు. కక్ష సాధించాలంటే అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే అరెస్ట్ చేసుండే వారని.. ఎన్నికల సమయంలో చేయవలసిన అవసరం లేదన్నారు. అసలు స్కాం జరగలేదని చంద్రబాబు తరపు లాయర్లే కోర్టులో వాదించలేదన్న విషయాన్ని పచ్చ నేతలు గ్రహించాలని మల్లాది విష్ణు అన్నారు. మధ్యవర్తులుగా ఉన్న వ్యక్తులు విదేశాలకు ఎందుకు పారిపోవాల్సి వచ్చిందో ముందుగా టీడీపీ నేతలు సమాధానం చెప్పాలన్నారు. తెలుగుదేశం పిలుపునిచ్చిన బంద్ పూర్తిగా ఫెయిల్ అయిందని మల్లాది విష్ణు అన్నారు. ఎక్కడా ప్రజా మద్దతు లభించకపోవడంతో.. టీడీపీ నేతల పరువు నిలువునా పోయిందని ఎద్దేవా చేశారు.

21 నుండి వికాస్‌లో రెజ్లింగ్ పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడ రూరల్ మండలం నున్నలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ఆధ్వర్యంలో తొలిసారిగా సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు అండర్-14 మరియు 17 బాలబాలికల కోసం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్‌ఐ) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించబోతోంది. వికాస్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్లేగ్రౌండ్‌లో మూడు రోజుల పాటు ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం నున్నలోని వికాస్ విద్యాసంస్థ క్రీడా మైదానాన్ని ఎస్‌జిఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఆర్.సీజర్‌రెడ్డి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం సీజర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నున్న హైస్కూల్‌కు ఎస్‌జిఎఫ్‌ఐ ఆంధ్రప్రదేశ్ యూనిట్ టోర్నమెంట్‌ను కేటాయించిందన్నారు. ఈ టోర్నీలో మొత్తం 13 జిల్లాల నుంచి 650 మంది రెజ్లర్లు పాల్గొంటారని వారు తెలిపారు. అలాగే, టోర్నీ నిర్వాహణకు పాఠశాల అన్ని ఏర్పాట్లు చేస్తోంది. 650 మంది బాలబాలికలతో పాటు మరో 100 మంది అధికారులు ఈ ఛాంపియన్‌షిప్‌కు హాజరవుతారని వారు తెలిపారు. ఇంకా, ఎస్‌జిఎఫ్‌ఐ ఆంధ్రప్రదేశ్, మరియు పాఠశాల విద్యా శాఖ మద్దతుతో నున్న జడ్పీ హైస్కూల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తుందని వారు తెలిపారు. ఈ మూడు రోజులు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 13 జిల్లాల జట్లు సెప్టెంబర్ 20 సాయంత్రం నున్నలోని వికాస్ కళాశాలలో రిపోర్టు చేయాలని వారు సూచించారు. అదులో భాగంగా సెప్టెంబర్ 13న నున్న జెడ్పీ హైస్కూల్‌లో ఉమ్మడి కృష్ణా జిల్లా అండర్-14, 17 బాలబాలికల జట్ల సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ ఎంపిక ట్రయల్స్‌లో రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు ఉమ్మడి కృష్ణాజిల్లా జట్టుకు ఎంపిక చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నున్న జెడ్పీ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు టి విజయవర్మ, టి శ్రీ లత, ప్రథమ సహాయకుడు ఎస్ రవిప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భూపాల్‌రెడ్డి

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీలట్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గాని లేదా క్రింది నెంబర్‌కు గాని సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.